శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

# నగరానికి చేరుకున్న శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామి



**నెల్లూరు, ఫిబ్రవరి1 ప్రభాతవార్త-విద్య** అవధూత దత్తపీఠం, ఎస్ జి ఎస్ కె జీ బి ఎస్ ట్రస్టు ఆధ్వర్యంలో నేటి నుండి మూడురోజులపాటూ నెల్లూరులో నిర్వహించనున్న వివిధ పూజా కార్యక్రమాల్లో పాల్గొనేందుకు దత్తక్షేత్రయాత్ర 2025లో భాగంగా అవదూత దత్తపీఠాధిపతి



శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామిజీ , దత్తపీఠ ఉత్తరాధిపతి శ్రీశ్రీశ్రీ దత్త విజయానంద తీర్ధ స్వామీజీలు శనివారం రాత్రి నెల్లూరు నగరంలోని ట్రస్టుశాఖకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ సర్వేపల్లి అజయ్‌కుమార్ మాట్లాడుతు తమ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన దత్తక్షేత్రయాత్ర , రధసప్తమి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఇరువురుస్వామీజీలు నగరానికి రావటం జరిగిందన్నారు. మూడు రోజులపాటూ వివిధ పూజాధి కార్యాక్రమాలను నిర్వహించనున్నామని అందరూ పాల్గొని వీటిని విజయవంతంచేయ్యాలని ఆయన కోరారు. అనంతర స్వామీజీలు ఆలయ ఆవరణలోని కార్యసిద్దివిషే న్శ్వరుని ఆలయం, ఆష్టలక్ష్మీ ఆలయం, ఆంజనేయుని ఆలయం, శ్రీ ఉపాదేవీ సమేత నాగేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత స్వామీజీల దర్శనం కోసం భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొనటంతో ఆలయం కిక్కిరిసి పోయింది. ట్రస్టు నిర్వాహకులు స్వామీజలకు వేద మంత్రోచ్ఛరనలతో సాదర స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ట్రస్టీలు పచ్చిపాల ప్రమీలమ్మ, అనపల్లి మస్తాన్‌రెడ్డి, అనపపల్లి అశోక్‌రెడ్డి, డి.ఫణిర్న తం, డాక్టర్ వెంకటేశ్వర ప్రసన్న, రేబాల పట్టాబిరామిరెడ్డి, సీసీ ర్నతం తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ మేయర్‌గా మంత్రి నారాయణ నిర్ణయించిన అభ్యర్ధికే మా మద్దతు



**నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త** కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఎన్నికల్లో రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ నిర్ణయించిన అభ్యర్ధికే తమ మద్దతు ఉంటుందని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటం రెడ్డి శ్రీధర్ రెడ్డి ప్రకటించారు. నారాయణతో భేటీ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కార్పొరేటర్ అందరితో చర్చించి నారాయణ డిప్యూటీ మేయర్‌కు సంబంధించి తుది అభ్యర్ధిని ఎంపిక చేస్తారని, నెల్లూరు రూరల్ కార్పొరేటర్లతో కూడా తాను చర్చిస్తానని నారాయణ ఎంపిక చేసిన అభ్యర్ధికి మద్దతు తెలిపి ఆయనను గెలిపించి తీసుకొని వస్తామని ప్రకటించారు. మూడో తేది ఉదయం నెల్లూరు నగర రూరల్ నియోజకవర్గం సమావేశం రూరల్ కార్యాలయంలో ఉంటుందని, ఇక్కడ అల్పాహారం చేసిన అనంతరం వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, ఇతర కార్పొరేటర్‌లతో కలిసి కార్పొరేషన్ కార్యాలయానికి వెళ్తామన్నారు.

## 52వ డివిజన్ వైసిపి ఇన్‌ఛార్జీగా మహబూబ్ బాషా




**నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త** నెల్లూరు సిటీ నియోజకవర్గంలోని 52వ డివిజన్ వైసిపి నూతన ఇన్‌ఛార్జీని ఎన్నుకుంది. ఈ సందర్భంగా డివిజన్ వైసిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో నగర కార్యాలయానికి చేరుకుని బాణాసంచా పేల్చి సంబరాలు నిర్వహించారు. నెల్లూరు రాంజీ నగర్ వైసిపి నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్‌ఛార్జీ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో 52వ డివిజన్ నుంచి 200 మంది వరకు వైసిపి కార్యకర్తలు హాజరై డివిజన్ ఇన్‌ఛార్జీని ఎంపిక చేసుకోవడం జరిగింది. డివిజన్ ఇంచార్జిగా మహబూబ్ బాషా పేరును ప్రకటించారు. ఈ సందర్భంగా పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డితో పాటు పలువురు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మహబూబ్ బాషాకి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కష్టపడి పనిచేసే మనస్తత్వం అందరిని కలుపుకుపోయే స్వభావం ఉన్న మహబూబ్ బాషాని 52 వ డివిజన్ ఇన్చార్జిగా ఎంపిక చేశామని తెలిఏపారు. పార్టీ కార్యక్రమాలను డివిజన్‌లో ప్రతి గడపగడపకు తీసుకువెళ్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని ప్రజలకు చేరువ చేయాలని సూచించారు. కార్యకర్తలు, ప్రజలకు ఏ సమస్య వచ్చినా వారికి అందుబాటులో ఉంటూ పరిష్కార దిశగా ముందుకు సాగాలని చంద్రశేఖర్ ంరెడ్డి తెలియజేశారు. డివిజన్‌లో మిగిలిన నాయకులకు కూడా జిల్లా రాష్ట్ర స్ధాయి కమిటీలలో ప్రాధాన్యం కల్పిస్తామన్నారు. వైఎస్ఆర్‌సిపి కార్యకర్తలకు అండగా ఉంటూ, డివిజన్‌లో పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తానని మహబూబ్ బాషా తెలిపారు. తనకు అన్ని విధాల సహకరించిన డివిజన్ నాయకులు, కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. వైఎస్ఆర్‌సిపి జిల్లా మైనార్టీ విభాగం అధ్యక్షులు సిద్ధిక్, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జున, జిల్లా ప్రధాన కార్యదర్శి, కార్పొరేటర్ వేలూరు ఉమా మహేష్, కార్పొరేటర్లు కరీముల్లా, జయలక్ష్మీ, వైసిపి జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి మున్వర్, జాహిద్, వైసిపి నాయకులు యస్థాని 52 డివిజన్ సీనియర్ వైసిపి నాయకులు రమేష్, శ్రీనివాసులు, జలీల్, ముసాభాయ్, ఫయాజ్, నూరు, హరున్, బివికె యాదవ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమీషన్ నెల్లూరు జిల్లా వైస్ చైర్మన్‌గా రవ్వా శ్రీనివాసులు



**కందుకూరు, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త** నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమీషన్(ఢిల్లీ) శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వైస్ చైర్మన్‌గా రవ్వా శ్రీనివాసులుని నియమించారు. ఈ సందర్భంగా శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు సేవా రత్న డాక్టర్ రవ్వా శ్రీనివాసులు మాట్లాడుతూ గత 16 సంవత్సరాలుగా నేను చేస్తున్నటువంటి సోషల్ సర్వీస్, ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల విద్యాభివృద్ధికి చేస్తున్నటువంటి సేవా కార్యక్రమాలను, పేద వారికి చేస్తున్నటువంటి వివిధ సేవా కార్యక్రమాలను గుర్తించి ఇచ్చారని అన్నారు. ఈసందర్భంగా పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపారు.

# అభివృద్ధికి ప్రజల సహకారం అవసరం

- త్వరలో తల్లికి వందనం ఉచిత బస్సు, రైతు భరోసా పథకాల అమలు
- భవన నిర్మాణ నిబంధనలు తప్పనిసరి
- రూ.7లక్షల కోట్ల పెట్టుబడులు
- శ్రీధర్‌రెడ్డితో ఎలాంటి విభేధాలు లేవు



**నెల్లూరు, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త -వైద్యం** రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ప్రజల సహకారం కూడా అవసరమని, వారు కట్టే పన్నుల వల్లే అభివృద్ధి సాధ్యమవుతుందని, గత వైసీపీ ప్రభుత్వం చేసిన అనేక తప్పిదాల వల్ల రాష్ట్ర ఖజానా పూర్తి ఖాళీ అయిందని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని రాష్ట్ర పురపాలక శాఖమంత్రి పొంగూరు నారాయణ స్పష్టం చేశారు. శనివారం నగరంలోని ఆరో డివిజన్ పరిధిలో రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి నెల ఒకటో తేదీ క్రమం తప్పకుండా రాష్ట్ర వ్యాప్తంగా 68 లక్షల మందికి పింఛన్లను అందిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు తెల్లవారుజామున 6 గంటల నుండి సాయంత్రం లోగా 90 శాతం మందికి పైగా పింఛన్లను అందిస్తున్నామన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ఖజానా పూర్తిగా ఖాళీ అయిందని, ఆదాయ వనరులన్నీ గత ప్రభుత్వం చేసిన అప్పులు తీర్చడానికే సరిపోతున్నాయన్నారు. అయినప్పటికి ముఖ్య మంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీల మేరకు ఒకటొకటిగా అమలు చేస్తున్నారని స్పష్టం చేశారు. గత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆదాయ వనరులను సక్రమంగా వినియోగించుకోకుండా ఇష్టారాజ్యంగా వ్యవహారించారని విమర్శించారు. ముఖ్యంగా యువతను పట్టించుకోకుండా వారి భవిష్యత్తుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయలేదన్నారు. 2014-19లో తాను మంత్రిగా ఉన్న సమయంలో ఎలాంటి పన్నులు పెంచకుండా బకాయిలను మాత్రమే కట్టించుకోవడం జరిగిందన్నారు. నేడు పింఛన్ల పంపిణీలో భాగంగా ముఖ్యమంత్రి ఎన్నికల ముందు ఇచ్చిన హామీల మేరకు బెడ్ మీద ఉన్న పెషెంట్లకు రూ.15వేల రూపాయలు, వికలాంగులకు రూ.6వేలు, వృద్దులకు రూ.4వేలు చొప్పున పింఛన్లను పెంచి అందించడం జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పింఛన్ల కోసం ప్రభుత్వం రూ.34వేల కోట్లను ఖర్చు చేస్తుందన్నారు. అలాగే ఈ విద్యా సంవత్సరం ముగిసేలోగా విద్యార్థులకు తల్లికి వందనం పథకాన్ని అందిస్తామన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను పూర్తిగా నెరవేర్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉచిత గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు, రైతులకు రూ.25వేలు అందించేందుకు ప్రణాళికలు రూపొందిస్తు న్నామన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు వారి బ్యాంకు ఖాతాల్లో పడేలా చూస్తున్నామన్నారు. గత ప్రభుత్వం మా మీద కక్షతో ఉద్యోగులను, సామాన్య ప్రజలను ఎన్నో ఇబ్బందులకు గురి చేశారని గుర్తు చేశారు. యువతకు ఉద్యోగ ఉపాధికి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్రానికి రూ.7లక్షల కోట్ల పెట్టుబడులను తీసుకొచ్చి అందుకు అవసరమైన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. నెల్లూరు నగర అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, 2014లో రూ.2500 కోట్లతో నెల్లూరును అభివృద్ధి చేశామన్నారు. నెలాఖరులోగా 20 పార్కుల్లో జిమ్ ఎక్విప్‌మెంట్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా వైసీపీ ప్రభుత్వం నుడా పరిధిలో విచ్చలవిడిగా లేఅవుట్లకు అనుమతులు మంజూరు చేశారని, అడ్డదారుల్లో అనుమతులు ఇవ్వడం మూలంగా ప్రభుత్వ ఆదాయానికి గండి పడిందన్నారు. భవన అనుమతులను సరళతరం చేసేందుకు తాను ఇప్పఇ వరకు పదిసార్లు ఆయా బిల్డర్లతో సమావేశాలు నిర్వహించి 40 అడుగుల రోడ్డు అనుమతులను 30 అడుగులకు కుదించి భవన నిర్మాణ దారులకు మేలు చేకూర్చామన్నారు. ఇప్పటి వరకు భారతదేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర వ్యాప్తంగా భవన నిర్మాణాలు, లేఅవుట్లకు 18 రకాల నిబంధనలను సడలించడం జరిగిందని, ఇతర రాష్ట్రాలలో ఏ విధంగా ఉన్నాయో వాటిని అధికారులు అధ్యయనం చేసి అనుమతులు సరళతరం చేయడం జరిగిందన్నారు. అడ్డదారుల్లో అనుమతులు లేకుండా ఇల్లు కట్టాలంటే కుదరదని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డితో తనకు ఎలాంటి విభేధాలు లేవని, దీనిపై గతంలో కూడా ఎంతో చర్చించడం జరిగిందని ఆయన చెప్పిన విషయాల్లో ఎలాంటి తప్పు లేదని పేదవారిని నిరుపేదలను ఇబ్బందులు పెట్టకుండా పన్నులు వసూళ్లు చేయాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. కొందరు దాన్ని వక్రీకరించి అనవసరమైన రాద్ధాంతం సృష్టిస్తున్నారని మంత్రి చెప్పుకొచ్చారు. నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ గతంలో వైసీపీ విధ్వంస పాలన చూశాం, ప్రస్తుతం అభివీద్ది పాలన చూస్తున్నామని రాష్ట్రంలో ఎక్కడ గత పాలకుల్లాగా కక్ష సాధింపులు గాని, పోలీసు కేసులు గాని, ఎవ్వర్నీ ఇబ్బందులు పెట్టిన పరిస్థితులు లేవన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగం పెరిగిపోతున్న తరుణంలో ముఖ్యమంత్రి యువతకు ఉద్యోగ ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో ఆరు లక్షల కోట్ల పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకొచ్చారని రామాయపట్నంలో లక్ష కోట్లతో పెట్రోలియం సంస్థలను నెలకొల్పనున్నారని తెలిపారు. పరిశ్రమలతో నెల్లూరుజిల్లా వాసులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. రాజకీయాలకు అతీతంగా అందరిని సమానంగా చూడాలని మంత్రి నారాయణ చెప్పడం జరిగిందని, అందుకు కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నగర డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్లపాక అనురాధ, మాజీ జడ్పీటీసీ విజేతరెడ్డి, టీడీపీ నరగ ఇన్‌ఛార్జీ మామిడాల మధు, టీడీపీ బీజేపీ జనసేన ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేద విద్యార్ధులకు అత్యున్నత ప్రమాణాలతో విద్యాసంస్ధలు

- రూ.2వేల మందికి కార్పొరేట్ విద్య
- నెల్లూరులో వీఆర్ హైస్కూల్‌లో ఏర్పాటు
- నర్సరీ నుంచి ఇంటర్ వరకు విద్యాబోధన
- రూ.2కోట్లతో మున్సిపల్ పాఠశాలలో జిమ్, ఆట వస్తువులు
- మంత్రి పొంగూరు నారాయణ స్పష్టం



**నెల్లూరు, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త-వైద్యం** రాష్ట్రంలోని పేద విద్యార్ధుల కోసం అత్యున్నత ప్రమాణాలతో నాలుగు విద్యా సంస్థలను ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ స్పష్టం చేశారు. శనివారం మధ్యాహ్నం నగరంలోని సంతపేట ఆదర్శ ఉన్నత పాఠశాలను మున్సిపల్ అధికారులతో కలిసి మంత్రి సందర్శించారు. పాఠశాల పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడుతూ మంత్రి లోకేష్ ఆలోచనల మేరకు రాష్ట్రంలో కార్పొరేట్ తరహా విద్యను పేదలకు అందించేందుకు కార్పొరేట్‌కు ధీటుగా నాలుగు విద్యా సంస్థలను నెలకొల్పనున్నట్లు చెప్పారు. ఇందులో నెల్లూరు వీఆర్ హైస్కూల్‌ను ఎంపిక చేసినట్లు చెప్పారు. ఒక్కొక్క విద్యాసంస్థలో సుమారు రూ.2వేల వరకు విద్యార్ధులకు విద్యాబోధన చేసేలా ప్రణాళిక రూపొందించామన్నారు. విద్యార్ధులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనంతో పాటు అత్యాధునిక సౌకర్యాలు, యూనిఫాం, బుక్స్ ఉచితంగా అందించేలా ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. నర్సరీ నుంచి 12వ తరగతి వరకు విద్యాబోధన చేస్తామన్నారు. అలాగే 2 కోట్ల రూపాయలతో నెల్లూరు నగరంలోని మున్సిపల్ హైస్కూళ్లలో జిమ్, ఆట వస్తువులను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. తొలుత సంతపేట మోడల్ స్కూల్, నవాబుపేటలోని బీవీఎస్ బాలికల హైస్కూల్‌లో ఈ క్రీడా పరికరాలు, జిమ్ ఎక్విప్‌మెంట్ అమర్చనున్నట్లు చెప్పారు. 48 గంటల్లోగా సంతపేట మోడల్ స్కూల్ వెనుకవైపున పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, బాస్కెట్‌బాల్, వాలీబాల్, క్రికెట్ ఆటల ఏర్పాటుకు అవసరమైన విధంగా తీర్చిదిద్దేందుకు వారంలోగా నివేదిక అందించాలని మున్సిపల్ అధికారులను మంత్రి ఆదేశించారు. ఆ మేరకు ఈ పాఠశాలలో క్రీడలకు అవసరమైన ఏర్పాట్లు చేయనున్నట్లు మంత్రి చెప్పారు. మార్చి నెలాఖరులోగా అన్ని మున్సిపల్ పాఠశాలల్లో జిమ్, క్రీడా పరికరాల ఏర్పాటు పక్రియ పూర్తి కావాలని అధికారులను ఆదేశించారు. మంత్రి వెంట సంతపేట మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, ఉపాధ్యాయులు, నగర పాలక సంస్థ డిప్యూటీ కమీషనర్ చెన్నుడు తదితరులు ఉన్నారు.

# కేంద్ర బడ్జెట్ పై ఎంపి వేమిరెడ్డి హర్షం



- బడ్జెట్‌లో పేదలు, మధ్య తరగతి ప్రజలు, రైతుల సంక్షేమానికి పెద్ద పీట
- కేంద్ర పద్దులో ఏపీకి ప్రాధాన్యత ఇవ్వడం సంతోషకరం.. కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు
- అన్ని వర్గాలకు సమన్యాయం చేసే డ్రీమ్ బడ్జెట్ ఇది

**నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త** వికసిత్ భారత్ లక్ష్యాలను చేరుకునేలా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్ అన్ని వర్గాలకు సమన్యాయం చేసిందని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. శనివారం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రాధాన్యత ఇవ్వడం పై ఆయన హర్షం వ్యక్తం చేశారు. సహకార సమాఖ్య స్ఫూర్తిని గౌరవిస్తూ పేదలు, మధ్యతరగతి ప్రజలు, రైతుల సంక్షేమానికి బడ్జెట్ పెద్దపీట వేసిందని ఆయన పేర్కొన్నారు. వ్యక్తిగత ఇన్ కమ్ టాక్స్ పరిధిని 12 లక్షలకు పెంచడం చాలా పెద్ద నిర్ణయమని, మధ్య తరగతి వర్గానికి ఇది ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఎంఎస్ఎంఈలు, చిన్న పరిశ్రమల ఏర్పాటును ప్రోత్సహిస్తూ కేటాయింపును 5 కోట్ల నుంచి 10 కోట్లకు పెంచడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో పరిశ్రమల స్థాపన జరుగుతుందన్నారు. అన్ని సంక్షేమ పథకాలకు నిధులను పెంచిన కేంద్ర ప్రభుత్వం వికసిత్ భారత్ లక్ష్యాల సాధనలో మరో అడుగు ముందుకేసిందని స్పష్టం చేశారు. ప్రధానమంత్రి మోదీకి, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కి ధన్యవాదాములు.

**ఆంధ్రప్రదేశ్‌కు ప్రాధాన్యత :** కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రాధాన్యత ఇవ్వడం పై ఎంపి వేమిరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. కేంద్రం నుంచి నిధులు రాబట్టిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వానికి ఆయన అభినందనలు తెలియజేశారు. పోలవరం ప్రాజెక్టుకు రూ. 5,936 కోట్లు, విశాఖ స్టీల్‌కు రూ. 3.295 కోట్లు, విశాఖ పోర్టుకు రూ. 7.30 కోట్లు, జీరో బడ్జెట్ నేచురల్ ఫార్మింగ్‌కి రూ. 186 కోట్లు, ఏపీ ఆరోగ్య వ్యవస్థల బలోపేతానికి రూ. 162 కోట్లు సహా లెర్నింగ్ ట్రాన్స్ఫర్మేషన్ ఆపరేషన్‌కి మద్ధతుగా రూ. 375 కోట్లు, ఏపీలో రోడ్లు, వంతెనల ప్రాజెక్టుకు రూ. 240 కోట్లు సహా ఏపీ ఇరిగేషన్, లైవ్లీ హుడ్ ఇంప్రూవ్‌మెంట్ ప్రాజెక్టు 2వ దశకు రూ. 242.50 కోట్లు కేటాయించడం సంతోషకర విషయమన్నారు. అలాగే వికసిత్ భారత్ లక్ష్యాల్లో భాగంగా న్యూక్లియర్ ఎనర్జీ మిషన్‌తో పాటు భూరికార్డుల డిజిటలైజేషన్‌కుబడ్జెట్‌లో ప్రాధాన్యమిచ్చారని, తోలు పరిశ్రమలు, బొమ్మల రంగానికి బడ్జెట్‌లో చేయూతనివ్వడం గొప్ప విషయమన్నారు. కొత్తగా నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ ప్రాసెసింగ్ సంస్థను ప్రారంభిస్తూ మేకిన్ ఇండియా కోసం జాతీయ స్థాయి ప్రణాళిక రూపొందిస్తామని ప్రకటించడం స్వావలంబన సాధించే అవకాశం ఉందన్నారు. అంగన్‌వాడి కేంద్రాలకు కొత్త హంగులతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో బ్రాడ్ బ్యాండ్ సేవలకు బడ్జెట్‌లో ప్రాధాన్యమిచ్చారని, సంస్కరణలు అమలు చేసే రాష్ట్రాలకు బడ్జెట్‌లో అదనపు నిధులు కేటాయిస్తామని చెప్పడం విద్యకు కేంద్ర ప్రభుత్వం ఎంత ప్రాధాన్యతనిస్తుందో అర్ధం అవుతోందన్నారు.

# అట్టహాసంగా ప్రారంభమైన సిపిఎం 27వ రాష్ట్ర మహాసభలు

**ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా వామపక్ష పార్టీలు ఎదగాలి**
**బిజేపీ మతోన్మాద రాజకీయానికి గట్టిగా బుద్ధిచెప్పాలి**
**ఉద్యమాలతోనే రాష్ట్రాల హక్కుల సాధన**
**సిపిఎం పార్టీ కేంద్ర పొలిట్ బ్యూరో సభ్యులు ఎంఏ బేబి**




**నెల్లూరు, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త-విద్య** శనివారం నగరంలోని స్థానిక మినిబైపాస్‌లోని అనిల్‌గార్డెన్స్‌లో సిపిఎం పార్టీ 27వ రాష్ట్ర మహాసభలు అట్టహాసంగా ప్రారంభమైయ్యాయి. సభాప్రాంగణానికి సీతారాం ఏచూరి పేరును పెట్టగా రాష్ట్రంతోపాటూ దేశంలోని అనేక ప్రాంతాల నుండి వచ్చిన ప్రతినిధులతో సహా ప్రాంగణం కిక్కిరిచి పోయింది. అనంతరం ఆ పార్టీ కేంద్ర పొలిట్‌బ్యూరో సభ్యులు బివి.రాఘవులు, ఎంఏ బేబీ, అరుణ్‌కుమార్‌లు పార్టీ జెండాను ఆవిష్కరించి అమరవీరులకు నివాళులు అర్పించారు. విప్లవ వందనాలతో సభ్యులు నినాదాలు చేశారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆ పార్టీ పొలిట్ బ్యూరో సభ్య లు ఎంఏ బేబీ మాట్లాడుతు రాష్ట్రా హకు 2లను కాలరాస్తున్న బిజేపీ విధానాలపై రాష్ట్రంలోని తెలుగుదేశం, జనసేన పార్టీలు వారి వారి వైఖరిని తెలియజేయ్యాన్నారు. మతోన్మాద బిజేపికి అడ్డుకట్టగ వేసేందుకు దేశంలోని లౌకిక, ప్రజాతంత్ర , వామపక్ష శక్తులు బలమైన శక్తిగా ఎదగాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధి, విదానాలతో పేదలను ఇంకా పేదవారిగా మారిపోతున్నారని, ధనికులు కుబేరులుగా మారిపోతున్నారన్నారు. ప్రజా సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వాలు 60శాతనిధులు సమకూర్చుతుండా కేంద్రం కేవలం 40శాతం మాత్రమే ఇస్తుందన్నారు. పన్నుల వసూళ్లలో మాత్రం పరిస్ధితి వేరే విధంగా ఉందన్నారు. రాష్ట్రాలకు 40శాతం, కేంద్రానికి 60శాతంగా పంచటం జరుగుతుందని దుయ్యబట్టారు. రాష్ట్రాల నుండి లాక్కోవటం అధికంగా , ఇవ్వటం అల్పంగా ఉందని ఏద్దేవా చేశారు. ఎన్నికల్లో నాలుగు వందల సీట్లు వచ్చాయని కేంద్రం ఇష్టమెచ్చినట్లు వ్యవహారిస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. ఉద్యోగుల పని గంటలు పెంచి వారి జీవితాలను చిన్నాబిన్నంచేస్తున్నారన్నారు. ఆర్ధిక సర్వేల్లో మార్పులు చేసి వారికి కావాల్సిన విదంగా రిపోర్టులను ఏర్పాటుచేస్తున్నారన్నారు. అయినా వాస్తవ విధానంలో దేశం జిడిని వృద్ధిలో తిరోగమనంలో ఉందన్నారు. పెట్టుబడి దారీ విధానంలో సంక్షభం సహజసిద్ధంగానే ఉత్పన్నమౌతుందన్నారు. పదలకు సంక్షేమాన్ని అందించేందుకు మీనమేషాలు లెక్కిస్తున్న ప్రభుత్వాలు బడా బాబులకు, ఆర్ధిక నేరగాళ్లకు రాయితీలను ఇవ్వటంలో మాత్రం సరళంగా ఉండటం ఆర్చర్యానికి గురిచేస్తుందన్నారు. వేల కోట్ల అప్పులు చేసి దేశాన్ని ఒదిలి వెల్లిపోయిన ఆర్ధిక నేరగాళ్లకు రాయితీలు ఇవ్వటం విచారకరమన్నారు. దేశంలో వామపక్షపార్టీలు అధికారంలో ఉన్న చోట ప్రజలు సంతోషంగా ఉన్నారని గుర్తుచేశారు. పార్టీని నిత్యం ప్రజల్లో ఉంచి బలపరిచేందుకు శక్తి వంచన లేకుండా కృషిచేసామని , రాష్ట్ర మహాసభల మాదిరిగా ఏప్రిల్‌లో నిర్వహించనున్న జాతీయ మహాసబలను కూడా విజయవంతం చేయ్యాలని పిలుపునిచ్చారు. నేడు పోరాటాల గడ్డ సింహపురిలో రాష్ట్ర మహాసభలను నిర్వహించుకోవటం సంతోషంగా ఉందని, పుచ్చలపల్లి సుందరయ్య, జెక్కా వెంకయ్య, బసవన్నయ్య మల్లు స్వరాజ్యం వంటి ఉద్యమ నేతలు ఇక్కడ జన్మించటం నెల్లూరు చేసుకున్న అదృష్టమన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు, కేంద్ర కమిటి సభ్యులు పుణ్యవతి, బి.వెంకట్, మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం, మాదాలవ వెంకటేశ్వర్లు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, జిల్లా కార్యదర్శి దామా వెంకయ్య, సిపిఎం నాయకులు ఎం, మోహనరావు, మస్తాన్‌బీ, నాగేశ్వరరావు, అజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## అన్ని వర్గాలకు సమన్యాయం చేసేలా బడ్జెట్



**నెల్లూరు, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త-వైద్యం :** ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ అన్ని వర్గాలకు న్యాయం చేసే విధంగా రూపొందించబడిందని భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శిచిలక ప్రవీణ్ కుమార్ ఆనందాన్ని వ్యక్తం చేశారు. శనివారం నగరంలోని బీజేపీ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకునే దిశగా ఇది కీలకమైన బడ్జెట్ అని ఆయన అన్నారు. పేదలకు అండగా, మధ్య తరగతికి భరోసాగా ఈ బడ్జెట్ పేదలు, రైతులు, మధ్య తరగతి ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రూపొందించబడిందని చెప్పారు. వ్యక్తిగత ఆదాయపు పన్ను మినహాయింపు రూ.12 లక్షల వరకు పెంచడం మధ్య తరగతి వర్గానికి చాలా ఉపయోగకరమని, ఈ నిర్ణయం వేలాది మంది జీవితాల్లో మార్పు తీసుకువస్తుందని అన్నారు. అంతే కాక ఎంఎస్ఎంఈలు, చిన్న పరిశ్రమల అభివృద్ధికి కేటాయింపులను 5 కోట్ల నుంచి 10 కోట్లకు పెంచడం గ్రామీణ ఉపాధికి దోహదపడుతుందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌కు పెద్దపీట పోలవరం ప్రాజెక్టుకు రూ.5,936కోట్లు, విశాఖ ఉక్కు పరిశ్రమకు రూ.3.295 కోట్లు, పోర్టుకు రూ.730 కోట్లు కేటాయించడం రాష్ట్ర అభివృద్ధికి పెద్ద దన్నుగా నిలుస్తాయని చెప్పారు. భూ రికార్డుల డిజిటలైజేషన్, విద్యా రంగానికి బ్రాడ్ బ్యాండ్ సౌకర్యం, అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధి వంటి కీలక కార్యక్రమాలకు నిధులు కేటాయింపు అభివృద్ధి దిశగా కేంద్ర ప్రభుత్వ కట్టుబాటును సూచిస్తున్నాయని వివరించారు. భవిష్యత్తు అభివృద్ధికి బీజం ఈ బడ్జెట్ అభివృద్ధిని వేగవంతం చేసేలా రూపుదిద్దుకుందని, ప్రధానమంత్రి మోడీ నాయకత్వంలో దేశం వికసిత్ భారత్ లక్ష్యాన్ని త్వరలోనే చేరుకుంటుందని బీజేపీ జిల్లా కార్యదర్శి చిలక ప్రవీణ్ కుమార్ విశ్వాసం వ్యక్తం చేశారు. అభివృద్ధి పథంలో మరో కీలకమైన అడుగుగా నిలిచే ఈ బడ్జెట్ కు కేంద్ర ప్రభుత్వానికి, ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్‌కి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

### అష్టబంధన మహాకుంభాభిషేక కార్యక్రమ ఏర్పాట్లను పరిశీలించిన కలిగిరి సీఐ

**వింజమూరు, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :** వింజమూరు మండలం నల్లగొండ గ్రామంలో నీలగిరి పర్వతంపై వెలసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీ నరసింహస్వామి శ్రీ గుహ మల్లేశ్వరస్వామి వారి ఆలయంలో శనివారం నుండి ప్రారంభమైన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి అష్ట బంధన మహాకుంభాభిసేక మహోత్స వ కార్యక్రమాలు శనివారం నుండి ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా కలిగిరి సీఐ ఏవీ నారాయణ ఆలయానికి చేరుకుని ఈ కార్యక్రమం ఏర్పాట్ల వల్ల భక్తులకు ఎలాంటి సౌకర్యాలు కలుగుతున్నాయి లేదా అసౌకర్యాలు ఉన్నాయా అని పరిశీలించారు. ముందుగా ఆలయంలోనే శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు పరంకుశం సత్యనారాయణ చార్యులు, ఆయన సాదరంగా ఆహ్వానించి ప్రత్యేక పూజలు జరిపించి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. తదుపరి ఆయన ఆలయ పాలకమండలి చైర్మన్ అన్నపురెడ్డి మోహన్‌రెడ్డి, మాజీ చైర్మన్ అన్నపురెడ్డి మురళీధర్‌రెడ్డిలతో ఏర్పాట్ల విషయాన్ని చర్చించారు. భక్తులకు ఎలాంటి అసౌక్యం కలగకుండా చూడాలన్నారు. అలాగే కార్యక్రమం నిర్వహణ ఏ విధంగా ఉంటుందని వేద పండితులను అడిగి తెలుసుకున్నారు. ఇలాంటి ప్రాచీనమైన పుణ్యక్షేత్రం ఈ గ్రామంలో ఉండటం ఈ గ్రామస్తులు అదృష్టమని అలాగే ఈ పరిసర ప్రాంతాల గ్రామ ప్రజలకు ఆ లక్ష్మీ నరసింహస్వామి వారి కరుణ కటాక్షాలు ఉంటాయని ఆయన అన్నారు. కార్యక్రమాలను ఎలాంటి అసౌకర్యం కలగకుండా జయప్రదంగా నిర్వహించి స్వామివారి కరుణకు పాత్రులు కావాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట వింజమూరు ఎస్సై వీర ప్రతాప్ సిబ్బంది ఉన్నారు.

## ఎమ్మార్పీ ధరలకే ఎరువులు ఇవ్వాలి : మారుతీ దేవి

**కొడవలూరు (విడవలూరు), ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :** మండలంలోని నార్త్ రాజుపాలెం గ్రామంలో ఎరువుల దుకాణాలను జిల్లా వనరుల కేంద్రం నెల్లూరు సహాయ వ్యవసాయ సంచాలకులు మారుతీ దేవి తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దుకాణాల డీలర్లు ఎరువులకు సంబంధించినటువంటి బిల్ బుక్స్ స్టాక్ రిజిస్టర్స్, గోడౌన్‌లో ఉన్న నిల్వలను తప్పనిసరిగా నమోదు చేయాలని తెలిపారు. అదే విధంగా రైతులందరూ కూడా తప్పనిసరిగా ఎరువులు కొన్నప్పుడు బిల్లు తీసుకోవాలని తెలియజేశారు. డీలర్లు అందరూ తప్పనిసరిగా రైతులకు ఎరువులు అమ్మినప్పుడు ఎమ్మార్పీ ధరలకే అమ్మాలి, కొనుగోలు చేసిన రైతు వద్ద సంతకాలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని సిహెచ్ శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల సొసైటీ తనిఖీ



**విడవలూరు, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో ఉన్న రైతు ఎరువుల సొసైటీని నెల్లూరు సహాయ వ్యవసాయ సంచాలకులు మారుతీ దేవి శనివారం తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా సొసైటీ సిబ్బందితో మాట్లాడుతూ ప్రతి రైతుకు ఎరువులు అందించాలి. అలాగే అమ్మకాలు చేసిన ఎరువుల సంఖ్య తప్పనిసరిగా రికార్డులు నమోదు చేసి రైతుకు ఎరువులు అమ్మిన తదుపరి సంతకాలు తీసుకోవాలని వివరించారు. ప్రభుత్వం కేటాయించిన ఎమ్మార్పీ ధరలకే ఎరువులు రైతులకు అమ్మాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వెంకట కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి



**కొడవలూరు (విడవలూరు), ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :** జాతీయ రహదారిపై గుర్తు తెలియని వాహనం యువకుడిని ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన నార్త్ రాజుపాలెం గండవరం సబ్ స్టేషన్ ఎదురుగా చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు తాటాకుల దిన్నె గ్రామం గిరిజన కాలనీకి చెందిన రాంబాబు (38) అనే వ్యక్తి జాతీయ రహదారి దాటుతున్న సమయంలో ఈ ఘోరం జరిగిందని తెలిపారు. స్థానిక పోలీసులు హుటాహుటిగా సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కోటిరెడ్డి తెలిపారు.

## పెగళ్ళపాడులో పెన్షన్ పంపిణీ



**మర్రిపాడు, ఫిబ్రవరి1, ప్రభాతవార్త:** మండలంలోని పెగళ్ళపాడు పంచాయతీలో శనివారం ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో తమ అభిమాన, ఆరాధ్య నాయకులు, రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాల మేరకు పెగళ్ళపాడు మాజీ సర్పంచ్, టిడిపి సీనియర్ నాయకులు శేషం హజరత్‌బాబు ఆధ్వర్యంలో పెగళ్ళపాడు పంచాయతీ నీటి సంఘం అధ్యక్షులు పుచ్చకట్ల వెంకటసుబ్బయ్య, టిడిపి నాయకులు దుద్దుకూరు వెంకటేశ్వర్లు కార్యక్రమంలో పాల్గొని పెన్షన్ పంపిణీ చేశారు.

## ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు

**ఆత్మకూరు, ఫిబ్రవరి1, ప్రభాతవార్త:** ఆత్మకూరు మున్సిపల్ బస్టాండ్ ఆవరణలో ట్రాఫిక్ నియంత్రణకు ఆత్మకూరు సిఐ గంగాధర్ చర్యలు చేపట్టారు. శనివారం మున్సిపల్ బస్టాండ్ నూతనంగా నిర్మించినప్పటి నుండి బస్టాండ్ ఆవరణలో అడ్డు అదుపు లేకుండా ఆటోలు, ఇతర వాహనాలు విచ్చలవిడిగా పార్కింగ్ చేస్తూ అటు ఆర్టీసి బస్సులకు ఇటు వాహనదారులకు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారు. అది గుర్తించిన ఆత్మకూరు సిఐ గంగాధర్ ఆటో వారితో మాట్లాడి బస్టాండ్ ఆవరణలోని సులభ్ కాంప్లెక్స సమీపంలో పార్కింగ్ హద్దులు ఏర్పాటు చేసి హద్దుల్లోనే ఆటోలు, ఇతర వాహనాలు నిలపాలన్నారు. పార్కింగ్ హద్దుల్లో కాకుండా ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలిపితే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## నేడే అపస్ టాలెంట్ టెస్టు

**వింజమూరు, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం వింజమూరు మండల శాఖ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు ఉదయగిరి నియోజకవర్గ స్థాయి టాలెంట్ టెస్టు ఆదివారం స్థానిక వైఆర్ జూనియర్ కళాశాలలో జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ టాలెంట్ టెస్టుకు నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల నుంచి ప్రభుత్వ పాఠశాలలోని పదో తరగతి చదువుతున్న విద్యార్థులు పాల్గొంటారు. మొదటి పది బహుమతులు ఇవ్వబడును, ఈ బహుమతి ప్రధాన కార్యక్రమానికి మాజీ డీఆర్డీఓ చైర్మన్ జి.సతీష్‌రెడ్డి విచ్చేయుచున్నారు. కావున అందరూ పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా ఏపీయుఎస్ రాష్ట్ర కార్యదర్శి పి.వెంగళరెడ్డి, డివిజన్ కార్యదర్శి కందల మధులు కోరారు.

## చెంచులక్ష్మిపురంలో వ్యవసాయ శాఖ అధికారుల పర్యటన




**బిట్రగుంట ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :** బోగోలు మండలంలోని చెంచులక్ష్మి పురం గ్రామంలో శనివారం వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు పర్యటించారు వేరుశనగ మినుము పంటలను శాస్త్రవేత్త ప్రశాంతి, జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ శాఖ అధికారిని గీత, మండల వ్యవసాయ శాఖ విజయలక్ష్మి పర్యటించి రైతులకు పంట తెగుళ్ళకు పలు సూచనలు ఇచ్చారు.

## ప్రమాదాల నివారణకు బారికేడ్స్ విరాళం



**మర్రిపాడు, ఫిబ్రవరి1, ప్రభాతవార్త:** మండలంలోని మర్రిపాడు పోలీస్‌స్టేషన్‌లో మర్రిపాడు వాసి ఐరెన్ వ్యాపారి సోమల నాగిరెడ్డి తన సొంత నిధులతో రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా రోడ్డుకి రువైపులా ప్రమాదాల నివారణకు బారికేడ్స్‌ను బహూక రించారు. ఈసందర్భంగా ఆత్మకూరు సిఐ గంగాధర్, ఎస్ఐ శ్రీనివాసరావ్‌లు నాగిరెడ్డిని అభినందించారు. ఇలాంటి మంచి పనులు ఇంకా మరెన్నో యేయాలని వారు పేర్కొన్నారు.న ఈకార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని తనిఖీ చేసిన పిడి



**అనుమసముద్రంపేట, ఫిబ్రవరి1, ప్రభాతవార్త:** మండలంలోని హసనాపురం లో శనివారం పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని డిఆర్‌డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ నాగరాజకుమారి శనివారం తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉదయం 6గంటల నుండే పెన్షన్ పొందుతున్న వారికి వారి ఇంటి వద్దనే పెన్షన్ పంపిణీ చేయడం జరుగుతుందని తెలుపు తూ 100శాతం పెన్షన్ పంపిణీ పూర్తిచేయాలని తెలిపారు. మండలంలో పెండింగ్‌లో ఉన్న వివిధ సర్వేలను వెంటనే పూర్తిచేయాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ ప్రసన్నకుమారి, ఏరియా కోఆర్డినేటర్ రత్నమ్మ, ఎపిఎం సతీష్, పెన్షన్ పంపిణీ అధికారులు పాల్గొన్నారు.

### పదవ తరగతి ఉత్తీర్ణతశాతం పెంచేందుకు సూచనలు చేసిన ఎంఈఓ



**కావలిరూరల్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :** కావలి పట్టణంలోని డాక్టర్ లక్ష్మీకృష్ణారావు విశ్వోదయ బాలుర ఉన్నత పాఠశాలనందు శనివారం మండల విద్యాశాఖ అధికారి బండి గోవిందయ్య పాఠశాల తనిఖీ నిమిత్తం పాఠశాలకు విచ్చేసి పదవతరగతికి బోధించు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటుచేసి విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని పెంచుటకు, హాజరుశాతం పెంచుటకు తగిన సలహాలు, సూచనలు చేయడం జరిగింది. అనంతరం పదవతరగతి విద్యార్థులతో సమావేశమయ్యి పదవతరగతి సులభంగా ఉత్తీర్ణత సాధించడానికి సులభమైన పద్ధతులను తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ద్వారకానాథ్‌చౌదరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైలు పట్టాలపై గుర్తు తెలియని మృతదేహం



**బిట్రగుంట ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :** కావలి రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో కె.ఎమ్ నెం. 205/1618 పోస్టల మధ్య దిగువలైనలో అల్లూరు బిట్రగుంట రైల్వే స్టేషన్ల మధ్య గుర్తుతెలియని 25-30 సంవత్సరాలు వయసు గల మగ వ్యక్తి గుర్తుతెలియనిమృతదేహాన్ని కనుగొన్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు.రైలు బండిలో ప్రయాణిస్తూ ప్రమాదవశాత్తు జారిపట్టవలన గాని, మరి ఇతర కారణాల వల్ల గాని చనిపోయి ఉండవచ్చునువారు పేర్కొన్నారు. మృతుడు దుస్తులు: స్కై బ్లూ కలర్ ఫుల్ హ్యాండ్ టీ షర్ట్, . నలుగురంగు జీన్ ఫాంట్ ధరించిబ్లూ కలర్ షార్ట్ ఎత్తు 5.5, చామన ఛాయా కలిగి ఉన్నాడనీతెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

## పరిశ్రమలు, విద్యా సంస్థల మధ్య సహకారం అవసరం



**వెంకటాచలం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** పరిశ్రమలు, విద్యాసంస్థల మధ్య నిరంతరం సహకారం అవసరమని, విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ, ఉపకులపతి, ఆచార్య విజయ భాస్కర్ రావు సూచించారు. విశ్వవిద్యాలయంలో శనివారం పరిశ్రమల యాజమాన్యాలతో సమీ క్షనిర్వహి ంచారు. విక్రమ సింహపురి యూనివర్సిటీ స్థానిక పరిశ్రమలతో కలిసి ఇండస్ట్రీఇన్‌స్టిట్యూట్ సమావేశాన్ని ఈ రోజు నిర్వహించింది. ఈ సమావేశానికి యూనివర్సిటీ గౌరవ కులపతి ప్రొఫెసర్ ఎస్. విజయ భాస్కర్ రావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశ్రమలు మరియు విద్యా సంస్థల మధ్య సహకారం ద్వారా కొత్త ఆవిష్కరణలు, నైపుణ్యాల అభివృద్ధికి అవకాశాలు విస్తరిస్తాయని తెలిపారు. పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా పాఠ్యపుస్తకాలను రూపకల్పన చేయడం ద్వారా విద్యార్థులను పరిశ్రమ అవసరాలకు సిద్ధం చేయడం వంటి అంశాలు ముఖ్యమైనవని పేర్కొన్నారు.అలాగే, పరిశ్రమల ప్రతినిధులు బోర్డు ఆఫ్ స్టడీస్ సభ్యులుగా, ప్రొఫెసర్ ఆఫ్ ప్రాక్టీస్ గా చేరాలని, తద్వారా పరిశ్రమ మరియు విద్యా సంస్థల మధ్య నైపుణ్యాల లోటును తీర్చేలా సహకరించాలని ఆహ్వానించారు.పరిశ్రమలు విద్యా సంస్థల నైపుణ్యాన్ని ఉపయోగించుకుని కొత్త సాంకేతికతలను అభివృద్ధి చేయవచ్చని, విద్యా సంస్థలు తమ పరిశోధన ఫలితాలను వాస్తవ జీవితంలో అమలు చేసే అవకాశం పొందుతాయని ప్రొఫెసర్ తెలిపారు. ఈ సమావేశంలో బిఎమ్ఆర్ ఇండస్ట్రీస్, దొడ్ల డైరీ, అదానీ విల్మర్, ఎమామీ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్, పెన్‌వర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్, హైటెక్ ఫార్మా, ఆల్ఫా బయాలాజికల్స్, ఎస్ఈఐఎల్ ఎనర్జీ, జెమిని ఆయిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు. అలాగే రిజిస్ట్రార్ డా. కె. సునీత, కళాశాల ప్రిన్సిపాళ్ డా. ఎం. హనుమా రెడ్డి ప్రొఫెసర్ టీ. వీరా రెడ్డి, ఫ్యాకల్టీ ఆఫ్ ఆర్ట్స్ డీన్, ఫ్యాకల్టీ ఆఫ్ సైన్సెస్, కామర్స్ మేనేజ్‌మెంట్ డీన్లు, డిప్యూటీ రిజిస్ట్రార్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ లు సమావేశంలో పాల్గొన్నారు.

### లక్షల డప్పులు వేల గొంతుల సభను మాదిగలు జయప్రదం చేయండి

– గొల్లపల్లి శ్రీనివాస్ మాదిగ



**వింజమూరు, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :** మాదిగల మహాత్ముడు బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో జరుగు గొప్ప సామాజిక సాంస్కృతిక కార్యక్రమంగా లక్షల డప్పుల వేల గొంతులు సభను జయప్రదం చేయాలని ఎంఎస్‌పీ జాతీయ నాయకులు గొల్లపల్లి శ్రీనివాస్ మాదిగ పిలుపునిచ్చారు. ఉదయగిరి నియోజకవర్గ సన్నాహక డప్పు ప్రదర్శన కార్యక్రమం ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పందిటి అంబేద్కర్ మాదిగ అధ్యక్షతన శనివారం వింజమూరులో జోరుగా జరగగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎంఎస్పీ జాతీయ నాయకులు గొల్లపల్లి శ్రీనివాస్ మాదిగ, ఎంఎస్పీ రాష్ట్ర నాయకులు గోచిపాతల వెంకటేశ్వర్లు మాదిగ పాల్గొని వారు మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ప్రతి ఒక్క మాదిగ బిడ్డ సంకన డప్పు వేసుకుని హైదరాబాద్ తరలిరావాలని పిలుపునిచ్చారు. వింజమూరు బంగ్లాలోని ఆర్‌అండ్‌బి బంగ్లాలో నుండి ర్యాలీ గా వెళ్లి ముందుగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గోడపత్రికలను విడుదల చేసి వారు మాట్లాడుతూ ఫిబ్రవరి 7న జరగబోయే లక్షల డప్పులు వేల గొంతులు సభను ప్రతి ఒక్కరూ మన తాత ముత్తాతలు తయారు చేసిన డప్పును చేత పట్టుకుని తెలంగాణ ప్రభుత్వం గుండెలు అదిరేలా డప్పును మోగిద్దాం అని ప్రతి నియోజకవర్గ నుండి ప్రతి మండలం నుండి 30 సంవత్సరాలు ఆకాంక్షను మన మీద పెట్టుకున్న నమ్మకాన్ని లక్షల డప్పులు వేల గొంతులతో ప్రతి ఒక్కరూ హైదరాబాద్‌కు చేరాలని అలాగే మాదిగల మహాత్ముడుకి పద్మశ్రీ అవార్డు రావడం చాలా గర్వంగా ఉందని ప్రతి మాదిగ బిడ్డ అన్నగారికి శుభాకాంక్షలు తెలుపుతూ ఛలో హైదరాబాద్‌కు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అలాగే మండలాల నుండి వేలాది మంది తరలిరావాలని ఆగష్టు 1వ తేదీన సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన వెంటనే మొట్టమొదటి సారి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేను వర్గీకరణ చేస్తానని చెప్పి మాదిగలను నమ్మించి మోసం చేయాలని చూస్తే లక్షల డప్పులు వేల గొంతుల సభలో మాదిగల సత్తా ఏమిటో రేవంత్‌రెడ్డికి చూపిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు బకీర్ జాషువా, కొండయ్య, బూదాల ప్రేమదాస్, బెజవాడ బాలగురవయ్య, స్వర్ణ కొండయ్య, గోచిపాతల ఆనందరావు, మోహన్‌రావు, సుధాకర్, నందిపోగు వెంగళరావు, కోడవటికంటి రాజ్, బోర్రా వెంగళరావు, గంగపట్ల సురేష్, లక్ష్మణ్, కిరణ్, సంఘ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉదయగిరిలో చారిత్రక కట్టడానికి పొంచి ఉన్న ప్రమాదం



**ఉదయగిరి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :** రాచరికలు అంతరించిన రాజులు నిర్మించిన కట్టడాలు నేటి తరానికి ఆనవాలుగా మిగిలాయి. ఉదయగిరి దుర్గాన్ని శ్రీకృష్ణదేవరాయులు పరిపాలిస్తున్న కాలంలో పట్టణంలో రంగనాయకుల ఆలయాన్ని నిర్మించారు. సుమారు 500ల సంవత్సరాలకు పైగా నిర్మించిన ఈ కట్టడం పదిలంగా ఉన్న గాలిగోపురం పై వివిధ రకాల పిచ్చిచెట్లు మొలిచి మానవులుగా రూపాంతరంగా మారి గోపురం పగుళ్లకు దారి తీస్తుందని పర్యాటకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ఆనకట్ట అభివృద్ధి పనులకు గ్రహణం ఏర్పడింది



**ఉదయగిరి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :** ఉదయగిరి గ్రామ కొలను అభివృద్ధిలో భాగంగా ఉదయగిరి ఆనకట్ట అభివృద్ధి పనులకు గ్రహణం ఏర్పడింది. దీంతో కొద్ది రోజులుగా పనులు నిలిచి పోయాయి. 6.5 కోట్ల రూపాయలతో పనులు చేపట్టారు. గత ప్రభుత్వంలో కొంత పను లు చేసి నిలిచిపోగా ఈ కూటమి ప్రభుత్వంలో మరికొంత పనులు జరిగి నిలిచిపోయాయి. పనులు నిలిపివేయడంతో అటువైపుగా వెళ్లే వాకర్స్‌కు తీవ్ర అసౌకర్యం ఏర్పడిందని పలువురు వాపోయారు.

## మధ్యాహ్న భోజనంను పరిశీలించిన మండల విద్యాశాఖాధికారి



**ఉదయగిరి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :** ఉదయగిరి మండల పరిధిలోని ఉదయగిరి మండల విద్యాశాఖాధికారి-2 తోట శ్రీనివాసులు మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల జి.చెరువుపల్లి పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి అన్ని తరగతుల విద్యార్థుల అభ్యసన, పఠన సామర్థ్యాలను పరిశీలిస్తూ విద్యార్థుల సామర్థ్యాలను వారి ప్రగతి స్థాయికి తగ్గట్టుగా ఉన్నవని, ఉపాధ్యాయులను ప్రధానోపాధ్యాయుని అభినందించారు. తదుపరి డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనంను పరిశీలిస్తూ ప్రతి రోజు మెనూ ప్రకారం విద్యార్థులను తమ సొంత బిడ్డలుగా భావించి రుచి శుచికరంగా భోజనం తయారు చేయాలని మధ్యాహ్నం భోజన కార్యనిర్వాహకులకు సూచించారు. ఈ పాఠశాల నందు సోషల్ ఆడిట్ నిర్వహిస్తున్న ఆడిటర్ కళ్యాణ్‌తో కలిసి మండల విద్యాశాఖాధికారి డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం, స్కూల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇంప్రూవ్‌మెంట్ పనులు తదితర పనులను పరిశీలించి రికార్డులను పరిశీలిస్తున్న ఆడిట్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చిరంజీవులు, సారధి, రత్తయ్య, జయశ్రీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దాసరిపల్లెలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ



**ఉదయగిరి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :** ఉదయగిరి మండల పరిధిలోని దాసరపల్లిలో శనివారం సర్పంచ్ మాజీ సర్పంచ్ ఆధ్వర్యంలో పెన్షన్లు పంపిణీ కార్యక్రమం ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ పంపిణీ కార్యక్రమం తెల్లవారుజాము నుంచి కొనసాగింది. సచివాలయ ఉద్యోగులు వీఆర్వో ఇంటింటికి వెళ్లి పింఛన్లు అందిస్తున్నారు. దివ్యాంగులకు రూ.6వేలు తీవ్ర వ్యాధులు కలిగిన వారికి రూ.15వేలు, వృద్ధాప్య పింఛన్ రూ.4వేలు చొప్పున పంపిణీ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో చెన్న కృష్ణయ్య, సర్పంచ్ గౌస్ మొహిద్దిన్, మాజీ సర్పంచ్ జమ్మృత్ బేగం , నాయకులు, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు ఘన సన్మానం



**ఉదయగిరి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :** ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ వరికుంటపాడు మండల టీడీపీ నాయకులు ఘనంగా సన్మానించారు. గండిపాలెంలో పొలిబోయిన చెంచు రామయ్య జలాశయం నీటి విడుదలకు వచ్చిన సందర్భంగా మండల టీడీపీ నాయకులు మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్‌రావు ఆధ్వర్యంలో మండల తెలుగు యువత అధ్యక్షులు ముజ్జే లక్ష్మీ నారాయణ, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ యాదవ్, వైస్ ఎంపీపీ దేవనబోయిన మధు, మండల టీడీపీ యూనిట్ ఇన్‌ఛార్జీ నాదెండ్ల రాజా, వీరందరూ కలిసి పెద్ద గజమాలతో ఆయనను సత్కరించి మెట్ట ప్రాంతంలో గత ఐదు సంవత్సరాలలో కనీస సౌకర్యాలు లేక ఇబ్బంది పడుతున్నాము ఎమ్మెల్యే వచ్చిన తర్వాత గ్రామాలలో సీసీ రోడ్లు వేసి ప్రభుత్వ ఘనతను చాటి చెప్పారు. ఇంకా ఏమైనా సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించి రైతులకు సాగునీరు అందించడంతో పాటు నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని నాయకులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు విజయరామిరెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ చంచల బాబు యాదవ్, గండిపాలెం ప్రాజెక్టు చైర్మన్ అడుసుమల్లి వెంకటసుబ్బయ్య, టీడీపీ నాయకులు పోక మహేష్, పోద మాధవ, పాలకొల్లు భాస్కర్‌రెడ్డి, తెల్లగొర్ల వెంకటయ్య, గంగవరపు పుల్లయ్య, ఆవుల అరుణ, జనసేన మండల అధ్యక్షులు రసూల్, బీజేపీ మండల అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పేద, మధ్యతరగతి వారికి ఈ బడ్జెట్ పెద్ద ఊరట

### బిజెపి రాష్ట్ర సహకోశాధికారి కందుకూరి



**కావలి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :** పేద, మధ్యతరగతివారికి ఈ బడ్జెట్ ఎంతో ఊరట కలిగిస్తుందని బిజెపి రాష్ట్ర సహకోశాధికారి, కందుకూరి గ్రూప్‌ఆఫ్ చైర్మన్ కందుకూరి వెంకటసత్యనారాయణ తెలిపారు. ఆయన బడ్జెట్‌పై శనివారం మాట్లాడారు. పేద, మధ్యతరగతి, రైతులు ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ బడ్జెట్ రూపొందించడంతో అందరి హర్షాతిరేకాలు పొందిందన్నారు. వ్యక్తిగత ఆదాయపుపన్ను 12లక్షల వరకు మినహాయింపు ఇవ్వడం చెప్పుకోదగ్గ విశేషమన్నారు. ఇది మధ్యతరగతివారికి ఎంతో ఉపయోగమన్నారు. ఈ నిర్ణయం లక్షలాదిమంది జీవితాల్లో మార్పు తీసుకువస్తుందన్నారు. చిన్నపరిశ్రమల అభివృద్ధికి 5 కోట్లనుంచి 10 కోట్లు వరకు సెక్యూరిటీ లేకుండా రుణాలివ్వడం ఎంతైనా అభినందనీయమన్నారు. రైతులకు, మత్స్యకారులకు ఎంతో మేలుజరుగుతుందన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడి నాయకత్వంలో కొత్త పథకాలు ప్రవేశపెట్టడంతో ప్రజలందరికి ఎంతో మేలు జరుగుతుందన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడి, ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్‌కు కందుకూరి సత్యనారాయణ కృతజ్ఞతలు తెలిపారు.

## ఎస్ఐ వృత్తిలో ఎన్నో అవార్డులు అందుకున్న అంబేద్కర్

### కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి



**కావలి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :** ఎస్ఐ వృత్తిలో ఎన్నో అవార్డులు పొంది పదవీవిరమణ చేయడం ఎంతైనా అభినందనీయమని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. కావలి వన్‌టౌన్ ఎస్ఐ అంబేద్కర్ పదవీవిరమణ సభలో కావలి ఎమ్మెల్యే దగుమాటి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎస్ఐగా పదవీవిరమణ చేసిన అంబేద్కర్, ఆయన సతీమణిలను ఎమ్మెల్యే దగుమాటి ఘనంగా సత్కరించారు. ఎస్ఐ వృత్తిలో అంబేద్కర్ చేసిన సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కావలి డీఎస్పీ శ్రీధర్, సిఐలు, ఎస్ఐలు, పోలీసుసిబ్బంది పాల్గొన్నారు. టిడిపి పట్టణ అధ్యక్షుడు గుత్తికొండ కిషోర్‌బాబు, మాజీ ఏఎంసి డైరెక్టర్ తిరివీధి ప్రసాద్, టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాలకొండ శనివారం ఆదాయం రూ.5.3లక్షలు

**వలేటివారిపాలెం ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :** మండలంలోని మాలకొండ నందలి శ్రీమాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామివారిని శనివారం పలువురు భక్తులు దర్శించు కున్నారు. తద్వారా సా ్వమివారికి రూ.5,31,471లమేర ఆదాయం సమకూరింది.ఆలయ ప్రధాన అర్చకులు గౌరీ భక్తులకు తీర్థప్రసాదాలు అ ందచేశారు. భక్తుల సందర్శనతో స్వామివారికి అష్టోత్తర పూజల వలన రూ.6,300లు, కుంకుమార్చన పూజల ద్వారా రూ.18,440లు, వివాహాల నిర్వహణ వలన రూ.1,000లు,తలనీలాలు టిక్కెట్లు వలన రూ.27,625లు, వాహనపూజల వలన రూ.2,660లు, ప్రత్యేకదర్శనం రూ.1,73,800లు, స్థలపురాణం పుస్తకముల అమ్మకం వలన రూ.680లు,రూముల అద్దెలు రూ.34,410లు,కవర్లు అమ్మకం వలన రూ.5,100లు,అన్నదానం నిమిత్తం రూ.71,516లు,లడ్డుప్రసాదం అమ్మకాల వలన రూ.1,66,940లు విరాళాలు 23,00లు చొప్పున స్వామి వారికి భక్తులు సమర్పించారు.

## రైతుల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కృషి : ఎమ్మెల్యే



**ఉదయగిరి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :** మెట్టప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గానికి వరప్రదాయిని అయిన పీఎస్ఆర్ గండిపాలెం రిజర్వాయర్ కుడి ఎడమ కాలువలను ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్లసురేష్ చేతుల మీదుగా శనివారం ప్రారంభించారు. ప్రాజెక్టు చైర్మన్ అడుసుమల్లి వెంకట సుబ్బయ్య ,కాలువల అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ పొన్నుబోయిన చెంచల బాబుయాదవ్, ఇరిగేషన్ శాఖ అధికారులు స్థానిక నాయకులతో కలిసి కుడి ఎడమ కాలువ గేట్లను ఎత్తి కాలువకు నీళ్లను వదిలారు. 15 లక్షల రూపాయలతో కాలువ పూడిక తీత పనులను పూర్తి చేసి నీటిని వదిలి రైతాంగానికి అంకితం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ పీఎస్ఆర్ గండిపాలెం రిజర్వాయర్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నానన్నారు. ప్రాజెక్టు కట్టపై దివంగత మాజీ ఎమ్మెల్యే పోలుబోయిన చెంచురామయ్య విగ్రహాన్ని ప్రతిష్ఠ చేస్తానని చెప్పారు. గత ప్రభుత్వం రైతుల పాలిట శాపంగామారిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల అభ్యున్నతికి కృషి చేస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నారన్నారు. యువ నాయకడు మంత్రి నారా లోకేష్ బాబు పరిశ్రమలను తీసుకొచ్చేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారని తెలిపారు. కాలువ పనులు పూర్తి చేసి నీటిని వదలడం ద్వారా 21 గ్రామాలకు సంబంధించిన సుమారు నాలుగు వేల ఎకరాలు సాగులోకి వస్తాయని తెలిపారు. ప్రాజెక్టు నీటిమట్టం 21 అడుగులు ఉండగా దాని సామర్థ్యం 35 అడుగులు అన్నారు. అందుచేత పూర్తిగా ఆయకట్టుకు నీటిని వదలలేని పరిస్థితులు ఏర్పడ్డాయని తెలిపారు. గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన మెట్ట ప్రాంత వరప్రదాయిని గండిపాలెం రిజర్వాయర్ రూపురేఖలు మారుస్తానని తెలిపారు. ముందుగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌కి మేళ తాళాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. పురోహితులు జలహారతి ఇచ్చి కాలువకు నీటిని వదిలారు. అనంతరం గండిపాలెం గ్రామంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. అదే విధంగా అదే గ్రామంలోని మినీ గోకులాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిడిపి గూటికి మరో కౌన్సిలర్ కోటంరెడ్డి లలితారెడ్డి



**బుచ్చి ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీని వవ్వేరుకి చెందిన కౌన్సిలర్ ,మాజీ వైస్ చైర్‌పర్సన్ కోటంరెడ్డి లలితారెడ్డి, ఆమె భర్త కోటంరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి వైసిపికి గుడ్‌బై చెప్పిఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి,ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సమక్షంలో టిడిపి తీర్ధం పుచ్చుకున్నారు.దీంతో టిడిపికి మున్సిపల్ కౌన్సిల్‌లో పెద్దఎత్తున బలం చేకూరుతుంది.

## దివ్యాంగులకు దుప్పట్లు పంపిణి



**కావలిరూరల్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :** కావలివాసి వెంకటసుబ్బయ్య కుమారుడు ప్రముఖ దంతవైద్యులు పుట్టినరోజు సందర్భంగా శనివారం కావలి ముసునూరు దివ్యాంగుల కాలనీలోని 30 మంది దివ్యాంగులకు దివ్యాంగులకాలనీ అద్యక్షులు, టిడిపి విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర ఉపాద్యక్షులు మండవ వెంకట్రావు ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండవ వెంకట్రావు మాట్లాడారు. వెంకట సుబ్బయ్య కుమారుడు పుట్టినరోజు సందర్భంగా దివ్యాంగులకు దుప్పట్లు పంపిణిచేయడం సంతోషంగా ఉందని తెలియచేశారు. ప్రతి సంవత్సరం దంతవైద్యులు పుట్టినరోజును పురస్కరించుకుని ఏదోఒక సేవాకార్యక్రమం చేపట్టడం జరుగుతుందని, అందులో భాగంగా ఈ సంవత్సరంకూడా దివ్యాంగులకు దుప్పట్లు పంపిణి చేయడం జరిగిందని తెలియచేశారు. ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సోషల్‌వర్కర్ నట్‌రాజ్, దివ్యాంగులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆదేశాలతో జోరుగా పెన్షన్లు పంపిణీ
## టిడిపి నాయకులు వెంకీ



**కొడవలూరు, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :** కోవూరు నియోజకవర్గ శాసన సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆదేశాల మేరకు మండల ఇంచార్జి మంగమూరు శ్రీహరి రెడ్డి, జీవన్ శేఖర్ రెడ్డి ప్రోత్సాహంతో ఉదయం 5 గంటలకే గడపగడపకు వెళ్లి పెన్షన్ దారులకు పంపిణీ చేయడం జరిగిందని కొడవలూరు పంచాయితీ టిడిపి నాయకులు కోవూరు వెంకీ పేర్కొ న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు బాగుండాలని ఆలోచనతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చేపట్టడం జరిగింది. ఏ ప్రభుత్వం కూడా చేయలేదని కూటమి ప్రభుత్వానికే సాధ్యమైందన్నారు. ఈ కార్యక్రమంలో కాకాని మురళీకృష్ణ, దాసరి పవన్ కుమార్, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రం గిరిజనులతో సమీక్ష సూపర్వైజర్ రమణి



**విడవలూరు, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :** మండలం ఊటుకూరు సెక్టర్ పెద్దపాలెం పంఅయితీ పరిధిలో ఉన్న శంభునిపాలెం గిరిజనులతో సమీక్ష సమావేశం సూపర్వైజర్ రమణి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలింతలకు, గర్భవతులకు, కిషోర్ బాలికలకు, పిల్లలకు అందించే పౌష్టికాహారం సకాలంలో అందుతు న్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. దీంతో పిల్లలు తల్లులు మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రం నుండి అన్ని సరుకులు కంచరపాలెం నుండి ఆటో ద్వారా ఇవ్వడం జరుగుతుంది. అంగన్వాడి కేంద్రం, పిల్లలకు సంరక్షణ లేకపోవడంతో కూలీ పనులు చేసుకోవడానికి ఇబ్బందులు పడుతున్నాం దానితో పాటు పిల్లలు చదువులకు దూరం అవుతూ పాఠశాలకు వెళ్లలేని పరిస్థితి కాబట్టి శంభునిపాలెం గ్రామంలోనే అంగన్వాడి కేంద్రం ఏర్పాటు చేయాలని మొరపెట్టుకున్నారు. స్పందించిన సూపర్వైజర్ ఈ సమస్యను పై అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని తెలపడంతో గిరిజనులు హర్షం వ్యక్తం చేశారు.

## వృద్ధులకు పెన్షన్ పంపిణీ : ఎంపిడిఓ



**విడవలూరు, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :** మండలం ఊటుకూరు పంచాయితీలో పెన్షన్‌దారులకు ఎంపిడిఓ నగేష్ కుమారి స్వయంగా ఇంటి వద్దకు వెళ్లి పెన్షన్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పథకాన్ని పెన్షన్ లబ్ధిదారులకు ఉదయం 5 గంటల నుండి 15 పంచాయితీల్లో సంబంధిత అధికారులతో ప్రజలకు వేగవంతంగా అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఊటూకూరు పంచాయితీ కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చొరవతో ఉద్యోగ కల్పన కంపెనీల హెచ్‌ఆర్‌లు

**కొడవలూరు (విడవలూరు), ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :** నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించాలని ఆలోచనతో ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి చొరవతో కోవూరు నియోజకవర్గంలో వారానికి ఒక మండలం చొప్పున మినీ జాబ్ మేళా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని వివిధ కంపెనీల హెచ్‌ఆర్‌లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరుద్యోగులకు ఉపాధి అవకాశం కల్పించాలని ఎంప్లాయిమెంట్ కాల్ అనే కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. అందులో భాగంగా వారానికి ఒక రోజు ప్రతి మండలంలో జరగాలని ఎమ్మెల్యే ఆదేశించినట్లు తెలిపారు. మండల కేంద్రంలో ఉద్యోగ కల్పన కోసం యువతీ యువకులు స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో జాబ్ మేళ కార్యక్రమంలో పాల్గొని కంపెనీల గురించి తెలుసుకున్నారు. అనంతరం వచ్చిన యువతీ యువకుల సర్టిఫికేట్లను, కంపెనీల గురించి స్థానిక ఎంపిడిఓ సుబ్బారావు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జస్ట్ డయల్ కంపెనీ హెచ్‌ఆర్‌లు శ్రీనివాసులు, హీరో కంపెనీ శివకుమార్, బాలాజీ మొబైల్స్ ప్రసన్న కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వసభ్య సమావేశంలో సమస్యలు ఏకరువు



**బుచ్చి ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి మన్నెపల్లి శ్రీనివాసులు అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఎంపిడిఓ శ్రీహరి అభివృద్ధి నివేదిక చదివి వినిపించారు. ఎంపిటిసి వినయ్‌నారాయణ పలు సమస్యలపై ప్రశ్నించారు. అగ్రికల్చర్ అధికారులు తెగుళ్లకు సంబందించి వాడే మందులు కంపెనీ పెర్లతో సహా చెబితే బాగుంటుందని ఆయన పేర్కున్నారు. అలాగే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వాలని ఆయన కోరారు. ఎంఇఓ రత్నం మాట్లాడుతు మోడల్ స్కూల్స్ ఏ విధంగా ఏర్పాటు చేయాలన్న విషయాన్ని వివరించారు. పలుశాఖల అధికారులు అభివృద్ధి నివేదిక గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్‌లు,ఎంపిటిసిలు, మండల స్దాయిలో పలు శాఖల అధికారులు పాల్గోన్నారు.

## క్రీడాకారులను అభినందించిన హ్యాపీసేవాసంస్థ



**కావలిరూరల్, ఫిబ్రవరి01 ప్రభాతవార్త :** నెల్లూరుజిల్లా పారాస్పోర్ట్స్ అద్యక్షులు టిసి. మాల్యాద్రి, జిల్లా సిఆర్‌సి అద్యక్షులు రామాంజనేయులు ఆధ్వర్యంలో గుంటూరులో జరిగే క్రీడాపోటీలకు నెల్లూరునుండి ప్రత్యేక బస్సులో గుంటూరుకు బయలుదేరిన 35 మంది దివ్యాంగ క్రీడాకారులకు కావలి ట్రంకు రోడ్డులోని ఆర్డీఓ ఆఫీసువద్ద కాసేపు బస్సును ఆపి హ్యాపీసేవాసంస్థ ఆధ్వర్యంలో శనివారం పండ్లు, బిస్కెట్లు, వాటర్‌బాటిల్స్ అందించి అభినందించడం జరిగింది. వారిలో ధైర్యంనింపి స్టేట్‌కప్పు మన నెల్లూరుజిల్లా గెలవాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హ్యాపీసేవాసంస్థ అద్యక్షులు సయ్యద్ ఘనీబాష, గౌరవ అద్యక్షులు షేక్.ఖాదర్‌బాష, గౌరవ సలహాదారులు మొగల్ సిరాజ్‌బేగ్, రత్నమ్మ చారిటబుల్‌ట్రస్ట్ అద్యక్షులు ఎంవి.ప్రసాదరావు, కటారి యాదగిరి, పూల చాన, తదితర క్రీడాకారులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలుకు కమిటీలు ఏర్పాటు



**కోవూరు,ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :** ప్రస్తుతం రానున్న ఖరీఫ్ సీజన్‌కు గానూ మండల స్థాయిలోనూ, గ్రామస్థాయిలోనూ ధాన్యం కొనుగోలుకు సంబంధించి కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని తహసీల్దార్ నిర్మలానందబాబా తెలిపారు. కోవూరులోని తహసీల్దార్ కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ మండల స్థాయిలో ఏర్పాటు చేసిన కమిటీకి చైర్మన్‌గా తహసీల్దార్ ఉంటారని, ఈ కమిటీలో సభ్యులుగా మండల అభివృద్ధి అధికారి, మండల వ్యవసాయాధికారి, వ్యవసాయం తెలిసిన రైతు, ఒక రైస్‌మిల్ యజమాని సభ్యులుగా ఉంటారన్నారు. అదేవిధంగా గ్రామస్థాయిలో ఏర్పాటు చేసిన కమిటీకి సంబంధిత గ్రామ రెవెన్యూ అధికారి చైర్మన్‌గా ఉంటారని, సభ్యులుగా గ్రామ వ్యవసాయ సహాయకులు, సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ , ఒక ఆదర్శ రైతు, ఒక రైస్‌మిల్ యజమాని సభ్యులుగా ఉంటారన్నారు. గ్రామస్థాయిలో గానీ, మండల స్థాయిలో గానీ రైతులకు ఎవరైనా ధాన్యం కొనుగోలుకు సంబంధించిన సమస్యలు ఉంటే సంబంధిత కమిటీ దృష్టికి తీసుకురావాలన్నారు. నెంబర్ 1 ధాన్యానికి క్వింటాకు 2320, మరో రకం ధాన్యానికి 2300 రూపాయలు ఇవ్వడం జరుగుతుందన్నారు. గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా ధాన్యం కొనుగోళ్లు యథావిధిగా కొనసాగుతాయన్నారు.

## కాంప్లెక్స్ స్థాయి ప్రత్యేక సమావేశం



**కోవూరు,ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :** కోవూరులోని జెబీఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల సమావేశ మందిరంలో శనివారం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి రహీమ్ మాట్లాడుతూ ప్రస్తుతం మండలంలో ఉన్న ప్రాథమికోన్నత పాఠశాలలు రానున్న విద్యా సంవత్సరంలో ఉండవని, వీటి స్థానంలో ప్రైమరీ ప్లస్ , ప్రాథమిక పాఠశాలలు, ఉన్నత పాఠశాలలు మాత్రమే ఉంటాయన్నారు. దీనికి సంబంధించి ఇప్పటికే కాంప్లెక్స్ స్థాయి ప్రధానోపాధ్యాయులతో పలు మార్లు సమావేశాలు కూడా నిర్వహించి వారి దగ్గర నుంచి వీటికి సంబంధించిన ఏమైనా సమస్యలు ఉంటే వాటిని కూడా సేకరించడం జరిగిందన్నారు. రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల ప్రకారం ఈ సమావేశాలు ఏర్పాటు చేసి పలు నిర్ణయాలను తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో-2 వై. చెంచులక్ష్మమ్మ, కాంప్లెక్స్ స్థాయి ప్రధానోపాధ్యాయులు ఉన్నారు.

## నేర ప్రవృత్తిని అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు



**కోవూరు,ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :** నేర ప్రవృత్తిని , అసాంఘిక కార్యక్రమాలను అరికట్టే దిశగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రత్యేక చర్యలు చేపట్టడం జరిగిందని కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్ తెలిపారు. కోవూరులోని ఎస్సై కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర డీజీపీ ఉత్తర్వుల మేరకు జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ ఆదేశాలతో గ్రామాల్లో నేర ప్రవృత్తిని అరికట్టేందుకు సీసీ కెమెరాల ఏర్పాటుతో ప్రత్యేక చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఇప్పటికే పట్టణంలోని దుకాణాదారులు, దాతలు సహకరించడం జరిగిందన్నారు. ముఖ్యంగా పట్టణంలోని దుకాణదారులు , ప్రజలు సహకరించి ప్రతి ఒక్కరూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవలసిందిగా ఈ సందర్భంగా ఆయన కోరారు. వారి ఇంటి వద్ద కానీ, షాపు వద్ద కానీ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే అవి కూడా పోలీస్‌స్టేషన్‌ల పర్యవేక్షణలో ఉంటాయన్నారు. ఇటువంటి వాటి వలన నేర ప్రవృత్తిని , అసాంఘిక కార్యక్రమాలను అరికట్టేందుకు అవకాశం ఉంటుందన్నారు.

## వెంకయ్య నాయుడును కలిసిన దినేష్‌రెడ్డి



**కోవూరు,ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :** మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు మనవడు వివాహ వేడుకలకు రాష్ట్ర ఎన్విరాన్‌మెంట్ మేనేజ్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి ప్రత్యేకంగా హాజరై వధూవ రులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన వెంకయ్య నాయుడు దంపతుల ఆశీస్సులు కూడా తీసుకున్నారు.

## నైపుణ్యాభివృద్ధిని మరింత పెంపొందించుకోవాలి



**కోవూరు,ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :** నిరుద్యోగ యువతీ, యువకులు నిరాశ, నిస్పృహలకు లోను కాకుండా ప్రస్తుతం సమాజంలో వస్తున్న నూతన సాంకే తికతను అవగాహన చేసుకుని జీవితాన్ని అభివృద్ధి వైపు బాటలు వేసుకోవాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి అబ్దుల్ ఖయ్యూం తెలిపారు. కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ నేతాజీనగర్‌లో ఉన్న వైకేఆర్‌అండ్‌కే డిగ్రీ కళాశాలలో శనివారం గత నెలలో నిర్వహించిన బిజినెస్ ఇంప్రూవ్‌మెంట్ కార్యక్రమంలో పాల్గొన్న అభ్యర్థులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభ్యర్థులు వారి వారి నైపుణ్యానికి అనుగుణంగా బ్యాంకులతో సంబంధించి వారిచ్చిన సూచనలతో మరింత అభివృద్ధిలోకి రావాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. రామ్‌ప్రసాద్, తదితరులు ఉన్నారు.

## మండలంలో 95 శాతం పెన్షన్లు పంపిణీ



**కోవూరు,ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని గ్రామాల్లో శనివారం వేకువజాము నుంచే పింఛన్ల పంపిణీ కార్యక్రమం ప్రారంభమైందని ఎంపీడీవో శ్రీహరిరెడ్డి తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన కోవూరు మం డలం పడుగుపాడు పంచాయతీలో జరుగుతున్న పింఛన్ల పంపిణీలో పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం కాసేపు నెట్ రాక మొరాయించిందని, అనంతరం సచివాలయ ఉద్యోగులు, ఆరోగ్య సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు శరవేగంగా పింఛన్ల పంపిణీ చేపట్టి 95 శాతం పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ రోజు మిగిలిన వారికి సోమవారం పూర్తిస్థాయిలో పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత సచివాలయ ఉద్యోగులకు సూచించారు.

## పోటాపోటీగా ముగ్గులు



**కోవూరు,ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :** కోవూరులోని టీఎస్‌సీ కళాశాలలో ఆదివారం నిర్వహించనున్న వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం కళాశాలలోని విద్యార్థినులకు సంబంధిత అధ్యాపకులు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో కళాశాల విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని రంగవల్లులు తీర్చిదిద్దారు. ఇప్పటికే విద్యార్థులకు పలు అంశాల్లో పోటీలు నిర్వహించడం జరిగిందని, విజేతలకు ఆదివారం నిర్వహించే వార్షికోత్సవ వేడుకల్లో బహుమతులు పంపిణీ చేయడం జరుగుతుందని సంబంధిత క్రీడా నిర్వాహకులైన అధ్యాపకులు తెలిపారు.

## క్రమశిక్షణ ప్రధానం



**కోవూరు,ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :** యోగా తరగతులకు క్రమశిక్షణతో ప్రతి రోజూ తప్పకుండా హాజరయ్యే యోగ సాధకులకు క్రమశిక్షణ సారథి జెట్టి వేణురెడ్డి శనివారం బహుమతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణ ధ్యానయోగ భారతి నిర్వాహకులు మాట్లాడుతూ క్రమశిక్షణగా హాజరు విషయంలో విజేతలైన యోగ సాధకులు మురళి, రాజాలకు బహుమతులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఈ యోగా సాధనలో మహిళలు సైతం ముందుకు వచ్చి యోగ సాధనలో పాలు పంచుకోవడం ఇతరులకు స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో యోగా శిక్షకులు ఉన్నారు.

## వయసుతో పరిమితం లేకుండా నిత్యం పుస్తకపఠనం ఎంతో
## విజ్ఞానదాయకం కావలి ఆర్డీఓ సన్ని వంశీకృష్ణ



**కావలి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :** వయసుతో పరిమితం లేకుండా విద్యార్థి దశనుంచి వృద్ధులవరకు నిత్యం పుస్తకాలు చదవడం ఎంతో శ్రేయస్కరం, విజ్ఞానదాయకం అని కావలి ఆర్డీఓ ఎం సన్నివంశీకృష్ణ పిలుపు నిచ్చారు. కావలి పట్టణంలోని "కలయిక" విజ్ఞాన కేంద్రా న్ని శనివారం ఆయన ప్రారం భించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. నిత్యం పుస్తకాలు చదవడంవల్ల మనోవికాసం, విజ్ఞానం, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందిచుకోవచ్చునని తెలిపారు. అపారమైన విజ్ఞానాన్ని పొందవచ్చునన్నారు. విద్యార్థిదశనుండే ప్రతిఒక్కరు పుస్తకాలు చదవడం ఒక ఆనవాయితీగా పెట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ విజ్ఞానదర్శిని వ్యవస్థాపకులు టి.రమేష్ మాట్లాడుతూ తాను జనవిజ్ఞానవేదిక, భారత జ్ఞానవిజ్ఞానసమితిలో పనిచేసి సాక్షరత, సార ఉద్యమాల స్ఫూర్తితో విజ్ఞానదర్శినిని స్థాపించానన్నారు. మూఢవిశ్వాసాలు, మూఢాచారాల నిర్మూలనకోసం పలు మ్యాజిక్ కార్యక్రమాలద్వారా తన బృందంతో కలిసి దొంగబాబాలు చేసేవి తంత్రవిద్యలేనని ప్రయోగాత్మకంగా వివరిస్తున్నామన్నారు. కలయిక విజ్ఞానకేంద్రం ద్వారా ప్రజల్లో శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందించి భావితరంలో ఉత్తమ పౌరులను దేశానికి అందించాలన్నారు. కావలి జవహర్‌భారతి చరిత్రవిభాగపు విశ్రాంత ప్రధాన అధిపతి డాక్టర్ జె.కృష్ణప్రసాద్ ముఖ్యవక్తగా పాల్గొని మాట్లాడారు. అతిధులంతా గ్రంధాలయంలోని పుస్తకాలను దర్శించి అత్యంత జ్ఞానాన్నిచ్చే పుస్తకాలు, మహాపురుషుల జీవిత చరిత్ర, సామాజిక చైతన్యం కలిగించే పుస్తకాలతో కలయిక విజ్ఞానకేంద్ర గ్రంధాలయం-అధ్యయనకేంద్రంలో సేకరించి ఉంచడంపై ఆయన నిర్వాహకులను అభినందించారు. టచ్‌ఫోన్ మాత్రమే జీవితం అనుకోకుండా బాలలు, విద్యార్థులు, యువజనులు గ్రంధపఠనం చేయాలన్నారు. అంతేకాకుండా అధ్యయనంతో ప్రపంచం మొత్తాన్ని జయించే విధంగా చేసి మేధోమ్మధనం జీవితంలో విజయపరంపరలు తమవెంటే వస్తుందని తెలుసుకుని గుర్తుంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కలయిక విజ్ఞానకేంద్రం కన్వీనర్లు యిలింద్ర లావణ్య, జి.రాంప్రసాద్, సలహాదారులు చాకలికొండ శారద, రెడ్డిసంక్షేమసంఘం అధ్యక్షుడు, ప్రముఖ హోమియో డాక్టర్ వింత కృష్ణారెడ్డి, ఉమాశర్మ, ఎస్.రామచంద్రయ్య, శ్యామల, లక్ష్మిరెడ్డి, హరినారపరెడ్డి, సాయిరాంప్రసాద్, జాఫర్‌ఖాన్, మొగల్ సలీంబేగ్, చన్నా వెంకటరామయ్య, షేక్.బుజ్జి, ఎస్‌కె.ఫాతిమ, పార్వతి శంకర్, హరనాధ్, రమణయ్య, గొల్ల మాధవరావు, ఒరుగంటి వెంకటేశ్వర్లు, జానకిరాం, విజ్ఞానకేంద్రం బాధ్యులు, పాల్గొన్నారు.

## మనుబోలులో యువకుడు ఆత్మహత్య

**మనుబోలు ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:** మనుబోలు మండలంలోని కొలనుకుదురు గ్రామంలో శుక్రవారం రాత్రి కొల్లపూడి ప్రతాప్ అను అతను మనస్థాపంతో ఉరి వేసుకున్న సంఘటన చోటు చేసుకుంది. వివరా లలోకి వెళితే అతను ఏడు సంవత్సరాల క్రితం వివాహం చేసుకున్నాడు ఇతని స్వగ్రామం గూడూరు కానీ కొలనుకుదురులో నివసిస్తున్నాడు వీరికి ఇద్దరు పిల్లలు మృతుడు గూడూరు రైల్వే స్టేషన్ లో తినుబండారాలు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్నారు వీరికి ఇదే జీవనాధారం శుక్రవారం రాత్రి అతని భార్యతో గొడవపడి కొట్టినట్లు తెలిసింది భార్యను కొట్టానని మనస్థాపంతో ఉరి వేసుకుని చనిపోయాడు అని సమాచారం మృతుని భార్యకు గాయాలు అయినందున గూడూరు హాస్పిటల్ నందు చేర్పించడం జరిగినది ఇంకా వివరాలు తెలియాల్సి ఉంది ఈ సంఘటనతో అతని కుటుంబంలో మరియు గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి సంఘటనా స్థలాన్ని సీఐ మరియు మనుబోలు ఎస్సై శివ రాకేష్ సందర్శించి దర్యాప్తు చేపట్టినారు .

## మనుబోలుపాడులో రైతులకు తెగుళ్లపై అవగాహన



**దగదర్తి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :** దగదర్తి మండలంలోని మనుబోలుపాడు గ్రామంలో నెల్లూరు జిల్లా వ్యవసాయ వనరులు కేంద్రం ఆధ్వర్యంలో రైతులకు శిక్షణా కార్యక్రమం, పంటల పరిశీలనను శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధనా స్థానం, పొదలకూరు నుండి డాక్టర్ సురేఖరాణి పాల్గొని గ్రామంలో సాగు చేస్తున్న మినుము, వరి పైర్ల గురించి అవగాహన కల్పించారు. ప్రస్తుతం మినుము చల్లే సమయంలో రైతులు విత్తన శుద్ధి చేసుకుని చల్లుకుంటే తొలి దశలో వచ్చే కాండం, ఈగ, పల్లాకు తెగులు, కుళ్లుడు తెగులు నుండి తట్టుకునే శక్తిని అందిస్తుందని తెలిపారు. పంటల్లో వచ్చే వివిధ రకాల తెగుళ్ళ నుండి పురుగుల నుండి కాపాడుకునేందుకై తొలి దశలో వేపనూనె, జీవ శిలీంద్ర నాశనులను వాడాలన్నారు. జిల్లా వ్యవసాయ వనరుల కేంద్రం వ్యవసాయాధికారి గీత కుమారి వరిలో ప్రస్తుతం ఉన్న తెగుళ్ళ, దోమ పోటు నివారణ చర్యల గురించి రైతులతో చర్చించారు. కాంప్లెక్స్ ఎరువులను దుక్కుల్లో మాత్రమే వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దగదర్తి మండల వ్యవసాయాధికారి అబ్దుల్ రహీం, వీఏఏ మల్లిఖార్జున, పంచాయతీ కార్యదర్శి, రైతులు పాల్గొన్నారు.

## బహుభాషల్లో "మిర్రర్‌రైటింగ్" దస్తగిరిబాషాకు సత్కారం




**కావలి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :** బహుభాషల్లో మిర్రర్‌రైటింగ్, రివర్స్‌రైటింగ్ రాస్తున్న కావలివాసి దస్తగిరిబాషాను శనివారం "కలయిక" విజ్ఞానకేంద్రం బాధ్యులు ఘనంగా సత్కరించారు. ఆయన గొప్పతనాన్ని కొనియాడారు. ఈ సందర్భంగా ఆయనకు లభించిన అవార్డుల గురించి చెప్పడంతో సభలో చప్పట్ల వర్షంకురిసింది. హర్యానా, ఫరీదాబాద్ ఆయనకు ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్ లభించింది. తిరుపతిలో ఉగాది విశిష్ట పురస్కారం అందుకున్నారు. హర్యానాలోని గురుగ్రామ్‌లో వరల్డ్‌వైడ్ బుక్‌ఆఫ్ రికార్డు అవార్డు దక్కింది. హైదరాబాద్ రవీంద్రభారతిలో గ్లోబల్ బుక్‌ఆఫ్ వరల్డ్ రికార్డు అందుకున్నారు. హైదరాబాద్‌లో తెలుగుబుక్ ఆఫ్ రికార్డ్ అందుకున్నారు. ఈ ఏడాది మార్చి 8వ తేది చెన్నైలోని కలాం బుక్‌ఆఫ్ రికార్డ్‌ను కావలికి చెందిన షేక్.దస్తగిరిసాహెబ్ అందుకోబోతున్నారు. ఆయా ప్రాంతాలలో కావలి బావుటాను ఎగురవేసిన ఘనత దస్తగిరిబాషాకు దక్కినట్లయింది. తెలుగు, ఇంగ్లీషు, హిందీ, ఉర్దూ, అరబ్బీ, కన్నడ 6 భాషల్లో ఆయన మిర్రర్ రైటింగ్, రివర్స్‌రైటింగ్‌లో ఘనాపాటి. 74 సంవత్సరాల వయసులోకూడా ఆయన వీటిమీద పట్టు సడలకుండా రాస్తూనే ఉన్నారు. ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్‌రికార్డ్, లింకా బుక్‌ఆఫ్ రికార్డుకు, గిన్నీస్ బుక్‌ఆఫ్ రికార్డులకోసం ప్రయత్నిస్తున్నట్లు దస్తగిరిబాష తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి ఆర్డీఓ ఎం సన్నీవంశీకృష్ణ, కలయిక విజ్ఞానకేంద్రం కన్వీనర్లు యిలింద్ర లావణ్య, జి.రాంప్రసాద్, హైదరాబాద్‌కు చెందిన టి.రమేష్, కావలి జవహర్‌భారతి విశ్రాంత చరిత్ర విభాగం ప్రధాన అధిపతి డాక్టర్ జె.కృష్ణప్రసాద్, విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు జాఫర్‌ఖాన్‌లు ఆయన ప్రతిభను కొనియాడారు. ఘనంగా సత్కరించారు.

## పెన్షన్స్ పంపిణి చేసిన టిడిపి నేతలు



**బిట్రగుంట ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:** బోగోలు గ్రామపంచాయతీ నందు ఎన్ టి ఆర్ సామజిక భద్రతాపెన్షన్ పంపిణీలో భాగంగా శనివారం మండలం టిడిపి పార్టీ కన్వీనర్ మాలెపాటి నాగేశ్వరరావు , బోగోలు గ్రామపంచాయతీ టిడిపి ఇన్చార్జ్ చిలకపాటి వెంకటేశ్వర్లు ,మండల పార్టీ ప్రధానకార్యదర్శి లేలపల్లి సుధీర్ కుమార్ , పంచాయతీ కార్యదర్శి జహీర్, సచివాలయసిబ్బంది పాల్గొని పంపిణీ చేశారు.

## వైభవంగా పల్లకి సేవ



**కోవూరు, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త** : కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కోదండరామ స్వామి దేవస్థానంలో మా ఘమాసి శనివారం పర్వదినం సందర్భంగా ప్రాత:కాల మునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాం తాచార్యుల ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్వామి వారికి పూలంగి సేవ కార్యక్ర మాలను కన్నులపండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఉన్నారు.

## టిడ్కో గృహాల్లో తక్షణం మౌళిక సదుపాయాలు కల్పించాలి



**నెల్లూరు, ఫిబ్రవరి1 ప్రభాతవార్త-విద్య** నెల్లూరు రూరల్ పరిధిలోని దొరతోపు కాలనీ, మంగళదిబ్బ ప్రాంతాల్లో నిర్మాణం పూర్తిఅయిన టిడ్కో గృహాల్లో తక్షణం మౌళిక వసతుల కల్పిన చేపట్టాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ పేర్కొన్నారు. శనివారం ఆయన ఆ ప్రాంతాల్లో పర్యటించి లబ్దిదారులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతు నిరుపేదలు, కూలీ పనిచేసుకునే వారు ఈప్రాంతంలో విద్యుత్ సౌకర్యం లేకపోయినా అద్దెకట్టే స్తోమత లేక చీకటి గృహాల్లో కాపురం ఉంటున్నారన్నారు. పేదలు నివసించే బ్లాకుల్లో విద్యుత్‌ను అధికారులు ఇవ్వలేదని, ఇదే ప్రాంతంలో కొద్దిగా గొప్పవాళ్లు ఉన్న బ్లాక్స్‌కి మాత్రం విద్యుత్ సరఫరా ఇచ్చారాన్నరు. దీనిపై విద్యుత్ అధికారులను ప్రశ్నిస్తే పొంతన లేని సమాదాలు వస్తున్నాయన్నారు. వెంటనే ఈ సమస్యలను రాష్ట్ర మంత్రులు నారాయన, టిడ్కో చైర్మన్ అజయ్‌కు మార్‌లు పరిష్కరించాలని, పూర్తి అయని గృహాలను వెంటనే లబ్దిదారలకు అప్పగించాలని డిమాండ్ చేశారు. సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య, నగం కార్యదర్శి నాగేంద్ర సాయి, గిరిజనుల సంక్షేమ సంఘం నాయకులు బిఎల్ రాజశేఖర్, నాయకులు మున్నా, రామరాజు, విజయ్‌కుమార్, పాల్గొన్నారు.

## సిఎంఏ క్యాట్ ఫలితాల్లో సత్తా చాటిన జెనెక్స్ విద్యార్థులు

### -జాతీయస్థాయిలో 11 ర్యాంకులు కైవశం



**నెల్లూరు, ఫిబ్రవరి1 ప్రభాతవార్త-విద్య** ఇనిస్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా విడుదల చేసిన ఫలితాల్లో నగరంలోని స్దానిక జెనెక్స్ విజన్ అకాడమి విద్యార్దుతు అత్యంత ప్రతిభ కనపరిచి సత్తా చాటారు. జాతీయస్దాయిలో వెలువడిన ఈ ఫలితాల్లో 11 ఆల్ ఇండియా ర్యాంకులు కైవశం చేసుకున్నారు. ఈ సందర్బంగా స్దానిక పార్ధసారది నగర్‌లోని విద్యాసంస్దల ప్రధాన కార్యాయంలో ర్యాంకులు సాధించిన విద్యార్దులకు అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యాసంస్దల డైరెక్టర్లు ఎన్.వెంగళరెడ్డి, పి.కొండలరావులు మాట్లాడుతు తమ విద్యార్దులు జె.భరత్‌కుమార్ జాతీయస్దాయిలో ప్రధమ ర్యాంకు కైవశం చేసుకోవటం జరిగిందన్నారు. అలాగే సిహెచ్.రోహిత 3వ ర్యాంకు, వై.లహరి, ఈ. అరవింద్‌లు 4వ ర్యాంకు, యూ.గోవర్దన్, వి.అజయ్ నిహార్‌లు 5వ ర్యాంకు, గురుమహేష్ 6వ ర్యాంకు, బి.విష్ణుప్రియ 7వ ర్యాంకు, టిసి.లక్ష్మీ అలేఖ్య 8వ ర్యాంకు, వై.లాస్యప్రియ, ఏ.యువరాజ్‌లు 9వ ర్యాంకు సాధించి సత్తా చాటారన్నారు. తమ విద్యార్దులు ఏకంగా 11మంది జాతీయ స్దాయిలో ర్యాంకులు సాధించటం గర్వకారణమన్నారు. అలాగే క్యాట్ ఫరీక్షకు హాజరు అయిన విద్యార్దుల్లో 96శాతం ఉతీర్ణతను సాధించటం అభినందనీయమని కోనియాడారు. ఇంతటి విజయాలు సాధించేందుకు కృషిచేసిన అద్యాపకులను వారు అభినందించారు. అనంతరం ర్యాంకులు సాధించిన విద్యార్దులకు పుష్ప గుచ్చాలు అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్దల ప్రిన్సిపాల్స్, అద్యాపకులు, అద్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్యలు ఉత్పన్నం కాకుండా చర్యలు తీసుకోండి : ఇంజనీర్ ఇన్ చీఫ్ మరియన్న



**నెల్లూరు కార్పొరేషన్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పరిధిలో తాగునీటి సమస్యలు ఉత్పన్నం కాకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఇంజనీర్ ఇన్ చీఫ్ డి.మరియన్న సూచించారు. ప్రకాశం, నెల్లూరు, తిరుపతి, చిత్తూరుజిల్లాల కార్పొరేషన్‌లు, మున్సిపాలిటీల ఇంజనీర్లతో సమీక్ష సమావేశాన్ని నెల్లూరు నగర పాలక సంస్థ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో శనివారం నిర్వహించారు. ఇంజనీర్ ఇన్‌చీఫ్ మాట్లాడుతూ ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకులు, తాగునీటి పైప్ లైన్లు, సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు తదితర నీటి సరఫరాకు సంబంధించిన వాటిని పరిశీలించి అవసరమైనచోట్ల మరమ్మతు పనులు చేయించాలని సూచించారు. రోడ్లపై ఏర్పడిన గుంతలను గుర్తించి అన్నిచోట్ల ప్యాచ్ వర్క్ పనులను పూర్తి చేయాలని, అవసరమైనచోట్ల సిసి రోడ్ల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. అమృత్ పథకం అమలు తీరును అందరూ పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పబ్లిక్ హెల్త్ సర్కిల్ నెల్లూరు సూపరింటెండెంట్ ఇంజనీర్ టి.మోహన్, నాలుగు జిల్లాల ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## రూ.1.71 లక్షల కోట్లు కేటాయించడం శుభపరిణామం



**నెల్లూరు, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త-వైద్యం** ఆంధ్రప్రదేశ్ కోడలు, కేంద్ర ఆర్ధిక శాఖమంత్రి నిర్మలా సీతారామన్ శనివారం పార్లమెంట్‌లో బడ్జెట్ వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ.1.71 లక్షల కోట్లు కేటాయించడం శుభపరిణామమని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు మాజీ మంత్రి మాజీ ఎమ్మెల్సీ సర్వేపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. శనివారం చంద్రమోహన్‌రెడ్డి నగరంలోని వేదాయపాలెంలో ఉన్న తన కార్యాలయంలో విలేకర్లతోమాట్లాడారు. గ్రామీణ అభివృద్దికి రూ.2.68 లక్షల కోట్లు, ఆరోగ్య రంగానికి రూ.98 వేల కోట్లు కేటాయించడాన్ని స్వాగ తిస్తున్నా మన్నారు. ప్రధానంగా వ్యవ సాయ అనుబంధ రంగాలకు భారీగా నిధులు కేటాయించడం సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. వైసీపీ పాలనలో రాష్ట్రానికి అప్పు పరపతి ని(ఎఫ్ఆర్‌బీఎం) జీరోకి చేర్చారని సోమిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గత ఐదేళ్లలో ఆర్ధికంగా చితికిపోయిన ఏపీని అన్ని విధాల ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్దంగా ఉండటం ఆనందంగా ఉందన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం అంశాన్ని కూడా రాష్ట్రపతి ద్రౌపదిముర్ము తమ ప్రసంగంలో ప్రస్తావించడం గొప్ప విషయమని కొనియాడారు. దేశ బడ్జెట్‌ను ప్రవేశపెట్టి నిర్మలాసీతారామన్‌ను మనస్పూర్తిగా అభినందిస్తున్నామన్నారు. రాబోయే ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్ పూర్వవైభవం సంతరించుకునేలా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం కృషిచేస్తోందని ఆయన తెలియజేశారు.

## క్రీడలు భవిష్యత్తుకు పునాది వంటివి





**కోవూరు, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :** క్రీడలు విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీయడమే కాకుండా వారి భవిష్యత్తుకు పునాది వంటివని మండల విద్యాశాఖ అధికారి రహీమ్ తెలిపారు. కోవూరులోని కోనమ్మతోటలో ఉన్న న్యూలిటిల్ ఫ్లవర్ ఆంగ్ల మ్యాదమ పాఠశాలలో శనివారం స్పోర్ట్స్ మీట్ 2025లో గెలుపొందిన విజేతలకు బహుమతులు పంపిణీ చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు క్రీడల్లో మంచి ప్రావీణ్యం సాధించిన వారికి ప్రోత్సాహంతో పాటు ఉద్యోగావకాశం కూడా కల్పిస్తుందన్నారు. ఇటువంటి పోటీలను నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభ వెలుగులోకి వచ్చే అవకాశం ఉందన్నారు. ఆరోగ్య సరిగా ఉంటేనే క్రీడల పట్ల మరింత మెరుగైన ఫలితాలు వస్తాయన్నారు. పాఠశాల యాజమాన్యం ఇటువంటి క్రీడల పట్ల ప్రత్యేక దృష్టి పెట్టడం అభినందనీయమన్నారు. మండల స్పోర్ట్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు అశోక్‌కుమార్ మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడల్లో కూడా ప్రతి విద్యార్థి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. క్రీడల వలన మానసిక ఉల్లాసం పెరిగి మెదడు మరింత పదును పడుతుందన్నారు. ప్రతి విద్యార్థికి తప్పనిసరిగా క్రమశిక్షణ ముఖ్యమన్నారు. చదువులో కానీ, ఆటల్లో కానీ క్రమశిక్షణే ప్రధానమన్నారు. ముఖ్యంగా ప్రతి విద్యార్థి ప్రాథమిక దశ నుంచి చదువుతో పాటు క్రీడల పట్ల చొరవ చూపాల్సిన అవసరం ఉందన్నారు. దీని వలన వారి మానసిక పరిస్థితి మరింత మెరుగుపడడమే కాకుండా చురుగ్గా ఉంటారన్నారు. మండల విద్యాశాఖ అధికారి -2 వై. చెంచులక్ష్మమ్మ మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా న్యూలిటిల్ ఫ్లవర్ ఆంగ్ల మాధ్యమ పాఠశాల ప్రతి దాంట్లో ముందుండడం అభినందనీయమని, ఇందుకు కరస్పాండెంట్ నందకిషోర్, డైరెక్టర్ అనితలను ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. అనంతరం స్పోర్ట్స్ మీట్‌లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. పాఠశాల డైరెక్టర్ అనిత్, ప్రదానోపాధ్యాయుడు కోటయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

## నగరంలో నేత్ర పర్వంగా శ్రీశ్రీ గౌర-నితాయ్ రధయాత్ర





**నెల్లూరు, ఫిబ్రవరి1 ప్రభాతవార్త-విద్య** శనివారం సింహపురి పుర వీధుల్లో శ్రీశ్రీ గౌర-నితాయ్‌రధయాత్ర నేత్ర పర్వంగా కొనసాగింది. నగరంలోని స్దానిక మూలాపేట అలంకార్ సెంటర్ నుండి ప్రారంభమైన రధయాత్రలో శ్రీనివాస్ శ్యామ్ దాస్, కీర్తిరాజ్‌దాస్, కరుణసిందూ దాస్ జాన్సీలు పాల్గొనిమాట్లాడారు. అలంకార్ సెంటర్ నుండి ప్రారంభైన ర్యాలీ బారకాసు, పెద్దబజారు, చిన్నబజారు, ములుముడి బస్టాండ్ సెంటర్, సంతపేట, ఏసీ బొమ్మ, గాందీబొమ్మ సెంటర్‌ల మీదుగా విఆర్‌సి నుండి సర్వోదయ కాళాశాల మైదానం వరకు సాగింది. అనంతరం మైదానంలో బహిరంగ సభను నిర్వహించారు. ఈ ఆయాత్రలో రధానికి అలంకరించి విద్యుత్ దీపాలు, ప్రత్యేక ఆకర్షనగా నిలువగా మార్గంలో బలరాబ కృష్ణుల దుస్తులను ప్రదర్శించారు. కోలాటాల బృందం, మంగళవాయిద్యాలతో యాత్ర ఎంతో శోభాయమానంగా సాగింది. పుర ప్రముఖులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వార్లను దర్శించుకోగా నిర్వాహకులు 56 రకాల తో చేసిన చ్ఛప్పన్ బోగ్‌ను స్వామి వారికి నివేదించి భక్తులకు పంచి పెట్టారు. ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మాలకొండలో ఎమ్మెల్యే ఇంటూరి

**వలేటివారిపాలెం ఫిబ్రవరి 1, ప్రభాతవార్త** కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు శనివారం మాలకొండ విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయనచే ఆల యపూజారులు గౌరీ, నరసించార్యులు స్వామివారికి ప్రత్యేకపూజలు చేయిం చారు. అనంతరం ఆయన అన్నప్రసాదశాలను సందర్శించారు. భక్తులకు ఎటువం టి ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. తదుపరి అభివృద్దిపనులు పరిశీలించి త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులుసాగర బాబు, వెంకటేశ్వరరావు, రూరల్ ఎస్సై బి.బి.మహేంద్రనాయక్, తెదేపా మండల అధ్యక్షుడు మాదాల లక్ష్మినరసింహం, క్లస్టర్ ఇన్‌చార్జిహర్ష, తెదేపా సీనియర్ నేత లు



పొడపాటి నరసింహం, సింహాద్రి, శంకరయ్యలతోపాటు పలువురు పాల్గొన్నారు.





## రాజకీయాల్లోకి తెచ్చిందే ఆ సెంటర్



**నెల్లూరు, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త-వైద్యం** నెల్లూరు ఆర్ఎస్ఆర్ మున్సిపల్ హైస్కూల్ 1969-70 టెన్త్ బ్యాచ్ విద్యార్థులందరం ఒక చోట కలుసుకోవడం చాలా సంతోషం కలిగించిందని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి మాజీ, ఎమ్మెల్సీ సర్వేపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. శనివారం నగరంలోని నెల్లూరు క్లబ్‌లో సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా క్లాస్ మేట్స్‌లో కొందరు డాక్టర్లు, యూనివర్సిటీ డీన్లు, వ్యాపారులు, పారిశ్రామిక వేత్తలు, అడ్వకేట్లు ఉన్నారని ఆయన తెలిపారు. వీళ్లంతా రాజకీయాల్లోకి రాకుండా తమ తమ వృత్తుల్లో ప్రశాంతమైన జీవితం సాగిస్తున్నారన్నారు. నాలా నిత్య పోరాటాలు, ఆర్థిక సమస్యలు, చివరకు శ్రీనివాస మహల్‌ను అమ్మే పరిస్థితులు లేకుండా సంతోషంగా జీవిస్తుండటం ఆనందంగా ఉందన్నారు. మేము చదువుకునే రోజుల నుంచి మా శ్రీనివాస మహల్ రాజకీయాలకు కేంద్రంగా ఉండేది. ఆనం వాళ్లకు ఏసీ సెంటర్ అయితే, ఆనం వ్యతిరేక వర్గానికి కేరాఫ్ శ్రీనివాస మహల్ కేంద్రంగా ఉమ్మడి నెల్లూరుతో పాటు పాత నెల్లూరు జిల్లాలో భాగమైన దర్శి, పొదిలి, కనిగిరి తదితర ప్రాంతాల రాజకీయాలు జరిగేవి. ఎందరో రాజకీయ ప్రముఖులు అక్కడికి వచ్చేవారని సోమిరెడ్డి తెలిపారు. అందరిని చూస్తూ పెరిగి నేను చదువుకు దూరమై రాజకీయాల్లోకి వచ్చాను. లేదంటే నేను కూడా చదువుకుని ఏదో ఒక ఉద్యోగంలో స్థిరపడే పరిస్థితి ఉండేవాడినన్నాడు. ఆర్ఎస్ఆర్ హైస్కూల్ నాకు అనేక విషయాల్లో స్ఫూర్తి, అందులో భాగంగానే అల్లీపురం, నవలాకులతోటలో జడ్పీ హైస్కూళ్ల నిర్మాణానికి మా తండ్రి సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పేరుతో స్థలాలి చ్చామని ఆయన వెల్లడించారు. ఆ రెండు హైస్కూల్స్ ఈ రోజు మేమిచ్చిన కోట్లాది రూపాయల విలువైన స్థలాల్లో కొనసాగుతుండటం చాలా తృప్తిగా ఉందని చంద్రమోహన్‌రెడ్డి వెల్లడించారు.

## వైసిపి ఫీజుపోరు ఉద్యమాన్ని జయప్రదం చేయాలి

### మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి



**కావలి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త** వైసిపి ఫీజుపోరు ఉద్యమం ఈ నెల 5వ తేదీన నెల్లూరులో నిర్వహిస్తున్నట్లు వైసిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఈ ఫీజుపోరు ఉద్యమా న్ని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కావలి మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి నివాసంలో శనివారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ప్రతాప్‌రెడ్డి మాట్లాడారు. పేద విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో తెలు గుదేశంపార్టీ అడ్డగోలుగా వ్యవహరిస్తుందని ఆయన దుయ్యబట్టారు. పేద విద్యార్థుల అభ్యున్నతే దృష్టిలో పెట్టుకుని దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. దీనివల్ల ఎంతోమంది విద్యార్థులు వివిధ రంగాల్లో ఉన్నతస్థానాల్లో ఉన్నారన్నారు. అలాంటి పథకానికి తూట్లుపొడవడం ఏమిటన్నారు. అధికారంవచ్చి 6 నెలలు దాటినా రాష్ట్రం అంధకారంలో ఉందేతప్ప అభివృద్ధికి నోచుకోలేదని ఆయన విమర్శించారు. అధికారం రాకముందు ఒకమాట, వచ్చాక ఒకమాట చెప్పడం చంద్రబాబుకు వెన్నతోపెట్టిన విద్య అన్నారు. మాట తప్పడం కూడా ఆయనకే చెల్లిందన్నారు. ఇది కూటమి ప్రభుత్వం కాదని, కోతల ప్రభుత్వం అన్నారు. పిచ్చోడిచేతిలో రాయిలా రాష్ట్రంలో పాలన సాగుతుందని విమర్శించారు. కావలి ట్రంకురోడ్డుకు మాజీ ఎమ్మెల్యేమాగుంట పార్వతమ్మ పేరు పెట్టడంపట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు. కావలి నియోజకవర్గంలో తమ ప్రభుత్వ హయాంలో మంజూరుచేసినవే తప్ప టిడిపి ప్రభుత్వంలో ఒక్కపనికూడా శాంక్షన్ కాలేదన్నారు. ఎంతసేపూ డబ్బాకొట్టుకోవడమే తప్పఅభివృద్ధి ఏమీలేదంటూ విమర్శ నాస్త్రాలుసంధించారు. కావలి పట్టణ వైసిపి అధ్యక్షులుకేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, జిల్లాఉపాధ్యక్షుడుకనమర్లపూడి వెంకటనారాయణ, వేమిరెడ్డి విజయ్‌కుమార్‌రెడ్డి, చిన్నపుల్లయ్య, చెన్నుప్రసాదరెడ్డి, వైసిపి నేతలు పాల్గొన్నారు.

## 7న లక్ష డప్పుల వెయ్యిగొంతుల సాంస్కృతిక ఉద్యమం



**కావలి, ఫిబ్రవరి1 ప్రభాతవార్త** ఎమ్మార్పీయస్ వ్యవస్థాపకులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణమాదిగ్ ఆదేశాలమేరకు 7వ తేదీన హైదరాబాద్‌లో జరుగు లక్ష డప్పుల వెయ్యిగొంతుల అతి పెద్ద సాంస్కృతిక ఉద్యమం జరుగుతుందని కావలి పట్టణ ఎమ్మార్పీయస్ సీనియర్‌నేత చేవూరు కిరణ్‌కుమార్ తెలిపారు. కావలి ట్రంకురోడ్డులోని భారత మాజీ ఉపప్రధాని డాక్టర్ బాబూ జగ్‌జీవన్‌రావు విగ్రహంవద్ద శనివారం వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఎంఎస్‌పి జాతీయ నాయకులు గొల్లపల్లి శ్రీనివాసమాదిగ్, ఎంఈఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు మంద వెంకటేశ్వర్లు మాదిగ్ ఈ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి శ్రీనివాసమాదిగ్ మాట్లాడుతూ లక్ష డప్పుల వెయ్యిగొంతుల కార్యక్రమానికి కావలి నియోజకవర్గంనుంచి అత్యధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. మంద కృష్ణమాదిగ్‌కు పద్మశ్రీ అవార్డు రావడం ఎమ్మార్పీఎస్ శ్రేణులు డప్పు వాయిద్యాలతో ఆనందాన్ని చాటుకున్నారు. తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి ఎస్సీ వర్గీకరణపట్ల జాప్యం చేస్తున్నారన్నారు. తెలంగాణ ప్రభుత్వం మెడలువంచి ఎస్సీ వర్గీకరణను సాధించుకునే దిశగా జాతి అడుగులు వేయాలని కోరారు. జగ్‌జీవన్‌రావు విగ్రహానికి పూల మాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కావలి ఇన్‌చార్జి గోచిపాతల వెంకటేశ్వర్లు మాదిగ్, ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షులు పందిటి అంబేద్కర్‌మాదిగ్, ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షులు కొప్పర్తి కొండయ్యమాదిగ్, ఎంఎస్‌పి జిల్లా మహిళావిభాగం అధ్యక్షురాలు గ్యార జానకిమాల, నియోజకవర్గ అధ్యక్షులు అక్కిలిగుంట ఏసుమాదిగ్, కావలి నియజకవర్గ ఉపాధ్యక్షులు కత్తి శివయ్యమాదిగ్, దగదర్తి మండల ఇన్‌చార్జి కావలి శ్రీనుమాదిగ్, బోగోలు ఇన్‌చార్జి జయరాజ్‌మాదిగ్, ఎంఎస్‌పి అల్లూరుపట్టణఅధ్యక్షులు నర్సిగుంట కోటయ్య, స్థానిక అరుంధతీపాలెంగ్రామప్రజలు, నాయకులు పాల్గొన్నారు.

## వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసింది: ఎమ్మెల్యే





**బుచ్చి ఫిబ్రవరి 1 ప్రభాతవార్త** వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని, ఆంధ్రప్రదేశ్‌కి ఎక్కడికి వెళ్ళినా అప్పులు పుట్టడం లేదని కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తెలిపారు. బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని నా గామాంబాపురం పంచాయితీ పరిధిలోని కోట్టాలు గ్రామంలో పెన్షన్లు పంపిణీ చేసిన సందర్భంగా ఆమె విలేఖర్లతో మాట్లాడుతు ముఖ్యమంత్రి చంద్రబాబు నా యుడు గతంలో వైసిపి చేసిన అప్పులు కట్టుకుంటు, రాష్ట్రంలో సంక్షేమం, అబి వృద్ది రెండు చేసుకుంటు ముందుకు వెళుతున్నారని ఆమె తెలిపారు. కూటమి ప్రభుత్వం అన్ని హామిలు నెరవేరుస్తు ముందుకు వెళుతుందని ఆమె ప్రశంసిం చారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌బాబు, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ ఇద్దరు అటు విద్యారంగానికి, ఇటు పంచాయితీల అభివృద్దికి తీవ్రంగా కృషి చేస్తు న్నారని అన్నారు. ప్రతి నెల పెన్షనర్లకు 4 వేలు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి దక్కిందని అన్నారు. కోవూరు నియోజకర్గంలో ప్రజలు ఏమైనా సమస్యలు మండలస్దాయి అధికారులు పరిష్కరించకుంటే నేరుగా నావద్దకు రావాలని ఆమె సూచించారు. గ్రామస్తులు బావి పూడిక తీయించాలని కోరగ వెంటనే ఆమె అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అలాగే దంపియార్డు మార్చలాని ప్రజలు కోరారు. పరిష్కరిస్తామని హామి ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రజలు పలు సమస్యలపైన ఆమె వద్దకు వినతి పత్రాలు తీసుకొని వచ్చారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు కోడూరు కరుణాకర్‌రెడ్డి, చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా, సీనియర్‌నాయకులు యర్రంరెడ్డి గోవర్దన్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఎం.వి శేషయ్య, జొన్నవాడ దేవస్దానం మాజీ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యం నాయుడు, కౌన్సిలర్ పుట్టా లక్ష్మీకాంతమ్మ, ఎంపిపి మన్నెపల్లి శ్రీనివాసులు, తహసిల్దారు అంబటి వెంకటేశ్వర్లు, ఎంపిడిఒ శ్రీహరి, నీటి సంఘం అధ్యక్షులు బత్తల హారికృష్ణా, వల్లూరు రాఘవరెడ్డి, పెనుబల్లి శ్రీకాంత్‌రెడ్డి, మైనార్టీనా య కులు షబ్బీర్, షేక్, ఫర్విన్, జొన్నవాడ సర్పంచ్ పెంచలయ్య, రేబాల నాయకులు లఘంతోటి మస్తానయ్య, పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరికలు



**కందుకూరు, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త** కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 5వ వార్డు బృందావనం కాలనీకి చెందిన వైసీపీ సీనియర్ నాయకులు దాసరి మాలకొండయ్య, గుడ్లూరు మండలం పరకొండపాడు పంచాయతీ అగ్రహారం నుంచి పులి మహేంద్ర, పులి మనోహర్, పులి మాలకొండయ్య, గంధం మాలకొండయ్య, కొండారెడ్డిపాలెం గ్రామానికి హరికృష్ణ కుటుంబాల వారు వైసీపీ పార్టీకి రాజీనామా చేసి కందుకూరు ఎమ్మెల్యే సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన 15 కుటుంబాల వారికి ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం ఉంటుందని, పాత కొత్త నాయకులందరూ కలిసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని, కందుకూరు నియోజకవర్గంలో ఇంటూరి నాగేశ్వరరావు కందుకూరు నియోజకవర్గం అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్నారని, వారి అభివృద్ధిలో పాలుపంచుకునేందుకు మేమంతా తెలుగుదేశం పార్టీలో చేరుతున్నామని పార్టీలో చేరిన నాయకులు తెలియజేశారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, తలతోటి మస్తాన్, చనమాల శ్రీధర్, పులి నాగరాజు, శ్యామ్, శ్రీను, ఏపూరి కృష్ణ, వడ్డెళ్ళ రవిచంద్ర, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పింఛన్ అందజేస్తున్న డిఆర్‌డిఏ పిడి నాగరాజు



**సంగం ఫిబ్రవరి 1, ప్రభాతవార్త** ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్‌ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా సంగం మండలంలో గాంధీ జన సంఘం, వెంకటేశ్వ రపురం, సంఘం గ్రామములు, అనుమసముద్రం పేట మండలంలో హసనాపురం గ్రామం పరిధిలో పెన్షన్ పంపిణీను పిడి డిఆర్‌డిఏ నాగారాజు కుమారి పరిశీ లించారు. అనంతరం పెన్షన్‌లను పంపిణీ చేయడమైంది. జిల్లా మొత్తంలో 308266 పెన్షన్‌లకు గాను 290163 పెన్షన్‌లను బయోమెట్రిక్ అతంటికేషన్ ద్వారా ఫిబ్రవరి 1వ తేదిన పంపిణీ చేసి 94.13 శాతను పూర్తి చేయడమైంది. మొదటగా జిల్లా వ్యాప్తంగా సర్వర్‌లో సాంకేతిక లోపం ఉండగా తర్వాత యధావిధిగా పింఛన్ల ప్రక్రియ కొనసాగింది.